

ఎమ్మెల్సీగా గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ - మహమ్మదాబాద్

ఈనెల 13న జరిగే హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబగర్ పిఆర్టీయు టీఎస్,బలపరిచిన వ్యక్తి గుర్రం చెన్నకేశవ రెడ్డి గారిని మీ అమూల్యమైన ఓటు వేసి బరిమెజార్టీతో గెలిపించాలని జిల్లా పిఆర్టీయు టిఎస్ ప్రధాన కార్యదర్శి రఘురాం రెడ్డి అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని జూలపల్లి,సాంఘిక సంక్షేమ పాఠశాల,నంచర్ల, కేజీబీవీ,మహమ్మదాబాద్ బాలికల, బాలుర పాఠశాలల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రచార పరిశీలకులు కామారెడ్డి జిల్లా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర్సిరెడ్డి, ప్రేమ్ గిరి, మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు విజయానంద్ రెడ్డి, జిల్లా బాధితులు రామకృష్ణారెడ్డి, హరికృష్ణ, ఓం ప్రకాష్,హనుమంతు, భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్

1

శనివారం 4 మార్చి 2023

అక్రమ కట్టడాలను తొలగించండి :ఎంపీటీసీ

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో అక్రమ ఇండ్లు నిర్మాణాలను తొలగించాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి రవి నాయక్‌కు నేరాలపల్లి ఎంపిటిసి లింగు నాయక్ శుక్రవారం ఫిర్యాదు చేశారు. గల్లీలో ఇండ్లకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని ఇల్లు నిర్మించారని తెలిపారు. గతంలోనే జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసినప్పటికీ వచ్చి చూసి వెళ్లారు. కానీ ఎలాంటి పరిష్కారం చేయలేకపోవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే కాలనీకి వెళ్లే ఇండ్లను తొలగించాలని ఫిర్యాదు చేశారు.ఇప్పటికైనా రోడ్డు వెడల్పు చేసి కాలనీవాసులకు సహకరించాలని అధికారులను కోరారు.

బుగ్గపాలవుతున్న అడవి బిడ్డల గుడిసెలు

- వరుస ఘటనలతో బెంబేలెత్తుతున్న గిరి పుత్రులు
- ఫైర్ స్టేషన్ల సంఖ్య పెంచాలి
- చెంచులకు ప్రభుత్వమే పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలి : సర్పంచ్ బాల గురువయ్య



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి /అచ్చంపేట రూరల్

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకే పచ్చదనాన్ని ఇచ్చే తలమానికంగా నల్లమల అడవి ఉంది. యురేనియం బాక్సైట్‌తో పాటు విలువైన ఖనిజాలపై ఉన్న ధ్యాస అడవిలో నివసించే చెంచులపై లేదు.వందల సంవత్సరాల నుంచి జీవిస్తున్న చెంచులకు పక్కా ఇల్లు నిర్మించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైన్నది.దీంతో అడవి గడ్డితో చెంచులు ఆవాసాలు ఏర్పాటు చేసుకున్నారు.వర్షాకాలంలో వాన తాకిడికి ఎండాకాలంలో అగ్నిప్రమాదాలకు గుడిసెలు ఆహుతి అవుతున్నాయని పలువురు తెలిపారు. వారం రోజుల క్రితం నల్లమల అటవీ ప్రాంతంలో ఓ గుడిసె



దగ్ధమైంది. వరుస అగ్ని ప్రమాదాలతో నలమల లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న చెంచులు బెంబేలెత్తుతున్నారు. తాజా ఘటన నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలో చోటు చేసుకోంది. శుక్రవారం నల్లమల అడవిలోని లోతట్టు ప్రాంతమైన రాంపూర్ చెంచుపెంటలో చెంచుపెంటల్లో నాలుగు గుడిసెలు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. నల్లమల లోతట్టు అడవి ప్రాంతంలోని రాంపూర్ పెంటకు చెందిన చెంచులు చిగుర్ల లక్ష్మయ్య, నిమ్మల పాపయ్య, నిమ్మల బాలమ్మ మరియు మినీ అంగన్వాడీ గుడిషెలు తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో వరుసగా రాజుకున్న మంటలతో పూర్తిగా దగ్ధమైయ్యాయి. సుమారు 3 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు పెర్కొన్నారు. అడవినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నవారి గుడిసెలు వరుసగా అగ్ని ప్రమాదాలలో దగ్గం కావడంతో అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది.వరుసగా గద్వాల జిల్లా ఐజ మండలం 16వ వార్డులో హరిజన రాముడు, తిమ్మప్ప మాణిక్యం సూర్య ప్రకాష్ కు చెందిన పశుగ్రాసం దగ్ధమైంది. మొత్తం ఐదు లక్షల విలువైన రాసంతోపాటు వ్యవసాయ పనిముట్లు ఖాళీ బూడిదయ్యాయి

కాలి బూడిదైనా తర్వాత అగ్నిమాపక వాహనాలు...

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణలోని అత్యంత విస్తారమైనది. నాకు తగ్గ ఫైరింజన్లు లేవనే విమర్శలు వస్తున్నాయి. ఫైర్ స్టేషన్లో తగిన సిబ్బంది లేకపోవడం వల్ల పంటలను నియంత్రన లేకపోతున్నారు. ఫైర్ స్టేషన్ లో వాహనాలు ఆధునికమైనవి కావు. కాలం చెల్లిన వాహనాలు తరచుగా మరమ్మత్తులకు వస్తున్నాయి. ముఖ్యంగా నీటి సమస్య డీజిల్ కొరత ఫైర్ స్టేషన్లను వెంటాడుతుంది. ఆధునికమైన వాహనాలను ఏర్పాటు చేసి అగ్ని ప్రమాదాలను నివారించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు .

వేసవికాలం వచ్చిందంటే చాలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అగ్నికి ఆహుతి అవుతుంది. గత ఏడాది నల్లములతో పాటు మైదాన ప్రాంతాలలో సుమారు 12 కోట్ల విలువైన ఆస్తి నష్టపోయినట్టు సమాచారం.గత ఏడాది జరిగిన అగ్ని ప్రమాదాల నుండి గుణపాఠాలు తీసుకొని జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని చెంచులు తెలిపారు. అగ్నిమాపక కేంద్రాలను సరిపడా లేకపోవడం వల్ల ప్రమాదాలను అరికట్టలేకపోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నల్లమల అటవీ ప్రాంతంలో మైదాన ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలను అరికట్టాలని ప్రజాసంఘాలు కోరారు.

చెంచులకు పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలి

నల్లమల్లలోతట్టు అటవీ ప్రాంతమైన రాంపూర్ చెంచుపెంటలో మొత్తం 25 కుటుంబాలున్నాయి. పూరి గుడిసెలే వారి జీవనాధారం.అడవి బిడ్డలపై ప్రేమ చూపడం కాదు. వారికి ఇల్లు ఉపాధి అవకాశాలు చూపాలి. పక్కా ఇల్లు నిర్మించి ఇస్తే మంటల నుంచి బయట పడవచ్చు. గవర్నర్లు మంత్రులు వచ్చి హామీ ఇస్తున్నారు తప్ప ఇండ్లు మాత్రం ఇవ్వడం లేదు.

బాల గురువయ్య, సర్పంచి బోరాపూర్

అంగన్వాడీ వ్యవస్థను స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే కుట్ర

- తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థకు నిర్వీర్యం చేసి స్వచ్ఛంద సంస్థలకు ప్రవిటికరించే కుట్ర చేస్తుందని తెలంగాణ అంగనివాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి అన్నారు. శుక్రవారం మూడు రోజులుగా చేస్తున్న సమ్మెకు ముగింపు సందర్భంగా శుక్రవారం మున్సిపల్ టౌన్ హాల్ నుండి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ వేలాదిమంది పాదయాత్రగా నూతన కలెక్టరేట్ ను ముట్టడించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి గారు హాజరై ప్రసంగిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనాలోచితంగా నిర్వీర్యం చేసేటువంటి పద్ధతులు చేపట్టిందని దాన్లో భాగంగానే ఐసిడిఎస్‌కు 50 శాతం బడ్జెట్ తగ్గించి క్రమంగా ప్రైవేటీక రించడానికి స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడానికి ప్రయత్నించడం మానుకో పోతే తీవ్ర పరిణామాలు ప్రభుత్వ ఎదుర్కొంటుందని ఆమె ప్రభుత్వ వితరాలపై ధ్వజమెత్తారు. జీవో నెంబర్ 8, 19 సవరించాలని కాళీ పోస్టులు భర్తీ చేయాలని సీనియార్టీ ప్రకారంగా క్వాలిఫికేషన్ ఆధారంగా ప్రమోషన్లు ఇవ్వాలని క్రింది స్థాయిలో ఉన్న వేధింపులు పని ఒత్తిడి ఆపాలని ఆమె డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా కోశాధికారి చంద్రకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి టి సత్తయ్య, రాజ్‌కుమార్, తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుష్పలత, ప్రభావతి ,గౌస్య బేగం సత్తెమ్మ ,లక్ష్మి సరోజ సుగుణ విజయ విజయ కళావతమ్మ కవిత రాజ్యలక్ష్మి లీలావతి సువర్ణ నాగమణి వరలక్ష్మి రాసాల సత్తమ్మ పాల్గొన్నారు

ప్రభుత్వాన్ని నిలదీసే వారిని గెలిపించండి!

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికై శాసనమండలిలో ఉపాధ్యాయుల పక్షాన గళం వినిపించడంలో తాను ముందుంటానని కనుక తమ మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శుక్రవారం వారం రోజున నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వివిధ విద్యా సంస్థల్లో టియస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం చేశారు. ప్రచార కార్యక్రమంలో రాష్ట్రకమిటీ సభ్యులు జిల్లా ఉపాధ్యక్షులు ఎ.చిన్నయ్య, జిల్లా కోశాధికారి జె.బాల్ రాజు జిల్లా పూర్వ అధ్యక్షులు పి.వహీద్ ఖాన్ జిల్లా కార్యదర్శులు ఎస్.చంద్రశేఖర్ పి.మహేష్ బాబు కె.శంకర్,ఎం.శ్రీనివాస్ సి.తిరుపతయ్య ఎస్.చంద్ర మోహన్ రెడ్డి, కురుమయ్య ఆంజనేయులు యాదగిరి కె.పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : ప్రభుత్వ విద్య రంగ పరిరక్షణ కోసం ప్రశ్నించే గొంతుక పాపన్న గారి మాణిక్ రెడ్డిని గెలిపించి శాసనమండలికి పంపిం చాలని తెలంగాణ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గ భవాని పిలుపు నిచ్చారు. శుక్రవారం మహ బూబ్ నగర్ గ్రామీణ మండలంలోని ధర్మాపూర్ ఉన్నత పాఠశాల, రాంరెడ్డి గూడ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కస్తూర్బా ఉన్నత పాఠశాల,గిరిజన గురు కుల పాఠశాలలను టీఎస్ యుటిఎఫ్ మహిళా బృందం ఎన్నికల ప్రచారం నిర్వహి ంచారు. ఈ ప్రచార కార్యక్రమంలో టియస్ యుటిఎఫ్ మహిళా బృందం నేతలు కనకమ్మ, జయంతి, హేమలత, పి.రాధ, రేవతి, శాంతాబాయి తదితరులు ప్రచార బృందలో పాల్గొన్నారు.

కంటి వెలుగు వైద్య శిబిరాన్ని వచ్చే వారి సంఖ్య పెంచాలి : కలెక్టర్

మహబూబ్ నగర్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని వచ్చే వారి సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మహబూబ్ నగర్ జిల్లా, భూత్పూర్ మండలం, అన్నసాగర్ లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎంతమందికి ప్రెస్కిప్షన్ అద్దాలు ఇచ్చారని? మండలంలో జనవరి 19 నుంచి ఎంతమందికి కంటి పరీక్షలు నిర్వహించారని? అడిగారు.అద్దాల పంపిణీ సందర్భంగా ఏవైనా సమస్యలు ఉన్నాయా? జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి వచ్చిన అన్ని అద్దాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించారా? శిబిరాల నిర్వహణలో ఏర్పడిన ఇబ్బందులు తదితర అంశాలనుడి ఎం హెచ్ ఓ వైద్య శిబిరం నిర్వాహకుల ద్వారా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూత్పూర్ మండలంలో 8 గ్రామ పంచాయతీలలో వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందని, అన్నాసాగర్ లో మొదటి రోజు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని మధ్యాహ్నం వరకు 94 మందిని పరీక్షించగా 19 మందికి రీడింగ్ అద్దాలను పంపిణీ చేశామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ భాస్కర్ నాయక్, కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్, భూత్పూర్ తాహసిల్దార్ చెన్నకిష్టన్న, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రబ్బాని, కంటి వెలుగు వైద్య శిబిరం వైద్యురాలు రాధిక, కమ్యూనిటీ హెల్త్ కోఆర్డినేటర్ రామయ్య తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

' రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే '

గండీడ్ : మండలంలోని కొంరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మాజీ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్యేశంతో ఏఐసీసీఅధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే,టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఆదేశాలతో చేపటిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి,టీపీసీసీ సెక్రెటరీ హాత్ సే హాత్ జోడో పరిగి ఇంఛార్జి సంజీవ్ ముదిరాజ్ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన పథకాలను,నేడు బిఆర్ఎస్,బీజేపీ పాలనలో చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సింహరావు,నారాయణ, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి,జితేందర్ రెడ్డి, పుల్లారెడ్డి,ఎంపీటీసీలు రాధ వెంకటేష్, బాలయ్య,విజయలక్ష్మి కృష్ణ,వెంకట్రామిరెడ్డి, పాల్గొన్నారు.

' మంత్రి పదవి నేను పెట్టిన బిక్ష '

మహబూబ్ నగర్ : మంత్రి శ్రీనివాస్ గౌడ్ అనుభవిస్తున్న మంత్రి పదవులు ఆనాడు నేను పెట్టిన బిక్షాఅని సీనియర్ నాయకులు మాజీ మంత్రి పి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014లో పాలమూర్ ఎమ్మెల్యే స్థానం నేను త్యాగం చేశాను.దానివల్ల ఈ రోజు ఎంలగెలిచి మంత్రి పదవి పొంది చేసిన మేలు మరిచి వెక్కీ గత విమర్శలు చేయటంఎమిటన్నారు.నికు ఉద్యోగం ఇచ్చింది కూడా నేనేనని వారన్నారు.. వయసులో పెద్దవారిని తలకు రంగేసుకుని తిరుగుతున్నారని వ్యాఖ్యానించడం మంత్రి తల్లిదండ్రులు నేర్పారా, లేక చదువు చెప్పిన గురువులు నేర్పారా ఇదేం సంస్కారం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు .అబివృద్ధి గురించి మాట్లాడడం అవినీతి గురించి మాట్లాడడం రాజకీయ పార్టీలకు సహజమే వ్యక్తిగతంగా మాట్లాడటం ఎంత వరకు సహజమని ఆయన అన్నారు. ఈ పత్రిక సమావేశంలో బిజెపి నాయకులు ప్రముఖ న్యాయ వాది ఎస్ పి వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ వర్ధన్ రెడ్డి, పి సత్యం, పి శ్రీనివాస్ రెడ్డి అచ్చిగట్ల అంజయ్య రాజు గౌడ్ పాల్గొన్నారు.

'ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియగానే పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించాలి'

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి: ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియగానే పదోన్నతులు, బదిలీల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయులను ఉదేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 8 సం.లుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు, 5సం.లుగా బదిలీలు లేవని తద్వారా విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ సంఘ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దేవన్నగారి మల్లారెడ్డి ఎన్నికల్లో ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారని వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. బాలచెన్నయ్య, గంధం దాసు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 5న మహిళా దినోత్సవం, ఉగాది కవి సమ్మేళనం

మహబూబ్ నగర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ. అక్షర కౌముది సాహిత్య సామాజిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన సికింద్రా బాద్ లోని శివానందశ్రమంలో శతాధిక మహిళా దినోత్సవం, ఉగాది కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆయా సాహిత్య సంస్థల అధ్యక్ష, కార్యదర్శులు రావూరి వనజ, జి.శాంతారెడ్డి, తులసి వెంకట రమణాచార్యులు, మూర్తి శ్రీదేవి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన కవులు, రచయితలు, సాహిత్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

సిలిండర్ ధర తగ్గించే వరకు పోరాటం ఆగదు : మంత్రి

హన్వాడ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధర తగ్గించే వరకు పోరాటం ఆగదని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్మే ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి చైర్మన్ వెంకటయ్య మాజీ జెడ్పిటిసి నరేందర్, కొండ బాలయ్య, కొండ లక్ష్మయ్య, నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

బాలానగర్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కే తారక రామారావు పిలుపుమేరకు బాలానగర్ మండల కేంద్రంలో ఎంపీపీ కమలఅధ్యక్షతన వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జీసీసీ చైర్మన్ వాల్యానాయక్ .మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,మండల కన్వీనర్ బాలు గుడిసెల యాదయ్య, నాయక్ సుప ప్రకాష్, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జడ్చర్ల : సామాన్యుడి బ్రతుకు గ్యాస్ బండ గుదిబండగా మారిందని జడ్చర్ల మున్సిపల్ చైర్



పర్సన్ దొరేపల్లి లక్ష్మీ రవీందర్ అన్నారు. శుక్రవారం జడ్చర్ల తహసీల్దార్ ఆఫీస్ ముందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడ్గ యాదయ్య, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పాలది సారిక రామ్మోహన్, కౌన్సిలర్లు నంద కిషోర్ గౌడ్, ఉమా వెంకటేష్, లత,రమేష్, సర్పంచ్ ల సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, మండల రైతు బంధు అధ్యక్షుడు కొంగలి జంగయ్య, బిఆరెస్ పార్టీ నాయకులు శంకర్ నాయక్, రామ్మోహన్,విక్కీ, చెన్నకేశవులు, విజయ్, నర్సింహా, మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని జడ్పిటిసి శశిరేఖ బాలు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు యాదవ్ అన్నారు.బిఆర్ ఎస్ రాష్ట్ర పిలుపుమేరకు శుక్రవారం మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్ తో జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్ రెడ్డి ,సుదర్శన్, సత్యం గుప్తా, బాలయ్య, జంగారెడ్డి, వెంకట్ రెడ్డి, సుకుమార్, జగన్ గౌడు, రవీందర్, లక్ష్మణ్ నాయక్, గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు నవీన్ ఆచారి, భాస్కర్ నాయక్, వెంకటయ్య, కుమారు చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

గండీడ్ : మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్ ఆధ్వర్యంలో గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ ధర్నా నిర్వహించారు.కార్యక్రమంలో వైసీపీ ఈశ్వరయ్య గౌడ్,మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ రామ్ రెడ్డి రైతు సమన్వయ సమితి కమిటీ అధ్యక్షుడు ఉప్పరి గోపాల్,సీనియర్ నాయకులు, రామచంద్ర రెడ్డి,పట్లోళ్ల రమేష్ రెడ్డి,నగేష్, శ్రీహరి, సర్పంచులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : మండల కేంద్రంలోని శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని మహబూబ్ నగర్, తాండూర్ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిక్షపతి ఆధ్వర్యంలో నిరసన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రఘుయాదవ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేశ్వర్, మామిళ్ళ కేశవులు, రాజు గౌడ్, మక్బూల్ ,కొత్త నరసింహులు, సురేష్, శ్రీను, నర్సింలు, అతిక్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

హైదరాబాద్ లో లండన్ తరహాలో అతిపెద్ద జాయింట్ వీల్, స్కై టవర్స్

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

దేశంలో హైదరాబాద్ రాష్ట్రం గొప్ప పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రాన్ని గొప్ప పర్యాటక రాష్ట్రంగా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని... ఇందులో భాగంగానే లండన్ తరహాలో అతిపెద్ద జాయింట్ వీల్స్, స్కై టవర్ ను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వి .శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. హైదరాబాద్ సహా రాష్ట్రంలో మెగా జాయింట్ వీల్స్, స్కై టవర్స్ ఏర్పాటుకు సంబంధించి స్విట్జర్లాండ్ కు చెందిన ప్రముఖ ఎమ్యూజ్ మెంట్ సంస్థ జెరార్డ్ స్లెండర్స్ సహా ప్రతినిధి బృందంతో మహబూబ్ నగర్ కెసిఆర్ అర్బన్ ఎకో పార్కులో మంత్రి సమీక్ష నిర్వహించారు. టూరిజం ఓ.ఎస్.డి సత్యనారాయణ, స్వర్ణముఖి రిక్రియేషన్స్ ప్రతినిధి లాస్య జిల్లా ఎస్పీ నర్సింహ, డి.ఎఫ్.ఓ సత్యనారాయణ, పలువురు జిల్లా అధికారులు, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

మెడికల్ విద్యలో ర్యాగింగ్ పై ఉక్కు పాదం : ఎస్పీ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మెడికల్ విద్యలో సీనియర్ జూనియర్ మధ్య ర్యాగింగ్ పాల్పడితే ఉక్కు పాదంతో అంచి వేస్తామని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. శుక్రవారం ఎస్వీఎస్ మెడికల్ మరియు డెంటల్ విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ ఓరియంటేషన్ ప్రోగ్రాం కి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్ నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ వైద్యులు దేవునితో సమానమని(వైద్యో నారాయణ హరి) అంటారు ఇటువంటి ఉన్నతమైన విద్యను అభ్యసిస్తున్న మీరు మరియు మీ తల్లిదండ్రులు చాలా గర్వపడాలి వారు అన్నారు. కుటుంబంలో మనకంటే చిన్నవారు పుట్టినప్పుడు వారిని సంతోషంగా స్వీకరిస్తామో అలాగే మనం చదువుకుంటున్న కళాశాల నది కూడా కొత్తగా వచ్చే జూనియర్ విద్యార్థిని విద్యార్థులను కూడా అంతే సంతోషంగా ఆహ్వానించి మంచి స్నేహం ఏర్పరచుకొని అందరూ కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంధ్యారాణి, సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్/ డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ, కే వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎస్ వి ఎస్ ఎడ్యుకేషనల్ సొసైటీ, డాక్టర్ డి సుశీలమ్మ, ప్రిన్సిపల్ ఎస్వీఎస్ మెడికల్ కాలేజ్ ఎస్వీఎస్ మెడికల్ హనుమప్ప,ఉమెన్ పిఎస్ ఎస్వీఎస్ మెడికల్ అండ్ డెంటల్ కాలేజ్ ప్రొఫెసర్స్ పాల్గొన్నారు .

సర్వేల పేరుతో జిమ్మిక్కులను మానుకోవాలి : నాగం

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : కొందరు రాజకీయ నేతలు ప్రజలను మోసం చేసేందుకు రాజకీయ జిమ్మిక్కుతో సర్వేల పేరుతో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని వెంటనే వాటిని మానుకోవాలని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడం ఖాయం గెలవడం పక్క అని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్దన్ రెడ్డి అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు తప్పుడు సర్వే లను సృష్టించి సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేయడం తగదని ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందిన తనకు ఎన్నికలలో అనుసరించవలసిన వ్యూహాలపై ఎంతో పట్టు ఉందని 15 సంవత్సరాలుగా వైద్య సేవలు 30 సంవత్సరాలకు పైగా రాజకీయ సేవలు అందించిన తనను గెలిపించడం ఖాయమని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్న ధరలను తగ్గించకపోవడం దారుణమని సామాన్యుల నడ్డి విరిచేలా పెరుగుతున్న ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి జడ్పిటిసి సుమిత్ర బాలయ్య మున్సిపాలిటీ అధ్యక్షులు తిమ్మాజిపేట పాండు సీనియర్ నాయకులు నారాయణ గౌడ్ అహ్మద్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి : కలెక్టర్

వనపర్తి : ఉపాధి హామీ పనులలో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఎంపీడీవోలను, ఉపాధి హామీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వనపర్తి ఐ డీఓసీ సమావేశ మందిరంలో పల్లె ప్రగతి, ఉపాధి హామీ పనులపై వెబ్ ఎక్స్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు నీరు పట్టించాలని అన్నారు. ఉదయం 9 గంటల కల్లా పంచాయతీ కార్యదర్శులు హాజరు వేయాలని, కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. క్రిమిటోరియం, బయో ఫినిషింగ్, లేబర్ మొబలైజేషన్, ఆధార్ సీడింగ్ తదితరాంశాలపై చర్చించారు. కూలీలకు వి.ఎం.ఎస్.ఈ అకౌంట్లో డబ్బులు వేసి అందించాలన్నారు. ఉపాధి హామీ కింద చేపట్టిన సీసీ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో , డీఆర్డీఓ, డీపీఓ, మిషన్ భగీరథ, డీఎల్పీఓ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు పంచాయతీ సెక్రటరీ ఎ. పీ. ఎం.ఎస్.బీ.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను పరిరక్షించాలి : కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి



వేసవిలో మొక్కలను పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం వాటర్‌డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మొక్కలకు కలెక్టర్ నీళ్లు పట్టారు. కార్యాలయాల్లో ఉన్న మొక్కలను సంరక్షించాలని అధికారులు, యువతకు సూచించారు. ఆయనతో పాటు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఉన్నారు.

మార్చి 15 నుంచి ఇంటర్ పరీక్షలు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి : మార్చి 15 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్ పరీక్షలపై సంబంధిత శాఖల అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమీక్షిస్తూ,మార్చి 15 వ తేదీ నుంచి ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తుండటంతో అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మొదటి సంవత్సరం 6797, రెండవ సంవత్సరం 6148 మంది విద్యార్థులు పరీక్ష రాయ నున్నారని తెలిపారు. జిల్లాలో 26 పరీక్షా కేంద్రాల ద్వారా విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్ టీములు, ఒక జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ టీమ్ పరీక్షల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాయని తెలిపారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలన్నారు.తాహసీల్దార్లు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమ యంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, వైద్య అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్‌ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పా టు చేయాలని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటు వంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోస్ట ల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో మంచినీరు, ఫాన్స్,టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పీ షాకీర్ హుస్సేన్, .డీ. ఈ.ఐ. ఓ. జాకైర్ హుస్సేన్,సూపర్డెంట్ రమేష్ రెడ్డి,ఏ.ఓ. సాయినాథ్ రెడ్డి, డీ.ఈ. ఓ. రవీం దర్, పోస్టల్ అధికారి, ఆర్.టీ.సీ అధికారి, విద్యుత్ అధికారి కమ్యూ నికేషన్ అధికారులు, డీపీఆర్ ఓ రషీద్, పోలీస్అధికారులు,వీడియో కాన్ఫరె న్స్‌లో తాహసీల్దార్లు పాల్గొన్నారు.

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు



వనపర్తి : అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వనపర్తి జిల్లాలో చేపట్టిన సమ్మె శుక్రవారం మూడోరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 584 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని, 1160 మంది టీచర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పనిచేస్తున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లించాలన్నారు. ఈ ధర్నాకు జిల్లా అధ్యక్షురాలు శారద అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం. రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ రమేష్, గోపాలకృష్ణ , శ్రీహరి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు కవిత, జిల్లా కోశాధికారి రాధా, వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతి, ఆత్మకూరు ప్రాజెక్టు నాయకులు నాగేంద్రమ్మ, వెంకటేశ్వరమ్మ, ఈశ్వరమ్మ, ఇందిరా, చంద్రమ్మ, సుమతి, వనపర్తి ప్రాజెక్టు కార్యదర్శి సుమతీ, మయూరి, రమాదేవి ,సీఐటీయూ జిల్లా నాయకులు డి.కురుమయ్య,ఎన్.రాములు తదితరులు పాల్గొన్నారు.

కాల్వను పరిశీలించిన ఎమ్మెల్యే

పానగల్ : పాన్గల్ మండలం రేమద్దుల గ్రామ శివారు, మున్ననూరు గ్రామ సమీపంలో ఉన్న కాలువను కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగయిపల్లి నుంచి మాధవరావుపల్లి వరకు సాగునీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటిని వృధాగా పోనివ్వకుండా చివరి ఆయకట్టు రైతులకు నీరందేలా రైతులు సహకరించాలని కోరారు. అధికారులు రైతులు సమన్వయంతో కలిసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటిని ముందుకు పారేల చూసుకోవాలన్నారు.

ఉద్యాన పంటలదే భవిష్యత్ : డాక్టర్ నీరజ



పెద్దమందడి : భవిష్యత్‌లో ఉద్యాన పంటలదే కీలక పాత్రగా ఉండనుండదని కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ డాక్టర్ బీ. నీరజ ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ- తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీతో కలిసి వనపర్తి జిల్లా మోజెర్లలోని ఉద్యాన కళాశాలలో గ్రామీణ యువతకు ఉద్యాన రంగంలో వ్యాపార అవకాశాలపై నిర్వహించిన ఒకరోజు జాతీయ శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉద్యాన పంటల సాగు చేస్తున్న రైతులు వ్యాపార ఒరవడిని అలవర్చుకుని, అందులో మెలకువలు నేర్చుకుంటేనే సాగు లాభసాటిగా ఉంటుందని అన్నారు. ఉద్యాన ఆధారిత అంకుర పరిశ్రమల స్థాపనకు విద్యార్థులు మొగ్గు చూపాలని ఇంద్రప్రస్థ వర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సుహేల్ ఖాన్ , సంస్థ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేణుమార్గం , వైస్ చాన్స్‌లర్ అన్నారు. కూరగాయలలో నాణ్యమైన విత్తనాల ఉత్పత్తిని రైతు స్థాయిలో సైతం చేపట్టి రైతే పారిశ్రామికవేత్తగా ఎదగవచ్చుని కోఆర్డినేటర్, మోజెర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు. రసాయన పురుగు మందుల అవశేషాలులేని కూరగాయలు, ఆకుకూరలను హైడ్రో పోనిక్స్‌తో పండించవచ్చుని అర్బన్ కిసాన్ సీఈవో డాక్టర్ పి. సాయిరాం రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం ప్రోత్సహించడానికి వివిధ ప్రభుత్వ పథకాలు అందుబాటులో ఉన్నాయని రైతులు వాటిని సద్వినియోగ చేసుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల ఆఫీసర్ కే. సురేష్ అన్నారు. నాణ్యమైన నర్సరీ మొక్కల ఉత్పత్తి విధానాలపై వర్సిటీ డీన్ డాక్టర్ అడప కిరణ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 80పైగా ఔత్సాహిక యువ రైతులు, ఉద్యాన విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, ఉద్యాన శాఖ అధికారులు, బీటెక్ విద్యార్థులు, ఉద్యాన రంగ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన ధరలు తగ్గించాలని..

నిరసన,రాస్తారోకో



ఆత్మకూరులో..

వనపర్తి : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుట్ట ఆంజనేయులు ,సీపీఎం వనపర్తి పట్టణ కార్యదర్శి డీ కురుమయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిలిండర్లతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ధరలు తగ్గిస్తానని హామీ ఇచ్చినా నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చాక అన్ని ధరలు పెంచుతున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువులు ధరలు 2014లో మంచి నూనె రూ.55లు ఉండగా నేడు 200 రూపాయలకు చేరిందన్నారు. డీజిల్ రూ.45లు ఉంటే లీటరు నేడు రూ.95 లు అయిందని, పెట్రోల్ రూ.63లు ఉంటే 11 రూపాయలకు పెరిగిందని అన్నారు. నిత్యావసర వస్తువులు ధరలు అన్నీ కూడా ఆకాశాన్ని అంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలను నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయకులు పరమేశ్వర ఆచారి, గంధం మదన్, జీ గట్టయ్య, బీసన్న, రమేష్, గోపాలకృష్ణ, డి బాలరాజు, కళ్యాణ్, విజయ్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తంతంతంతంతంతంత: సీపీఎం ఆధ్వర్యంలో అమరచింత మండల కేంద్రం వద్ద శుక్రవారం రాస్తారోకో నిర్వహించినట్లు ఆ పార్టీ నాయకులు బీ వెంకటేష్, అజయ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మహిళల పట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం కింద ఉచితంగా సిలిండర్లను పంపిణీ చేసి..తీరా ధరలు పెంచుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజలనడ్డి విరిచిందని విమర్శించారు.పెంచిన సిలి ండర్ ధరలను తగ్గించాలని, అదేవిధంగా పెట్రోల్ ,డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్‌చేశారు.కార్యక్రమంలో కరుణా కర్,తిరుమల, శ్రీను, సూరి, మన్సూర్, విష్ణు ,రాము, కార్తీక్‌లు పాల్గొన్నారు.

పాన్‌గల్ : పెంచిన ధరలను తగ్గించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.శ్రీరామ్ డిమాండ్ చేశారు. వంట గ్యాస్ సిలిండర్ ధర పెంపునకు నిరసనగా వనపర్తి జిల్లా పానగల్ మండలం కేతేపల్లి బస్టాండ్ గ్రామపంచాయతీ ఎదుట కట్టెల పొయ్యి, ఖాళీ సిలిండర్‌తో నిరసన , అరగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉజ్వల పథకం కింద కేంద్రం ఇచ్చిన సిలిండర్లకు రూ. 900లు చెల్లించలేక కట్టెలపొయ్యిదిక్కయ్యిందని విమర్శించారు. నాగాలాండ్ మేఘాలయ త్రిపుర రాష్ట్రాలలో ఎన్నికలు ముగియగానే రూ.50లు పెంచి పేదలు, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి డంగు కుర్మయ్య, వార్డు సభ్యుడు పెంటయ్య, నాయకులు మాలకుర్మయ్య, కురువ హనుమంతు, చిన్న కుర్మయ్య, కోటయ్య, చంద్రయ్య, రాముడు, నరసింహ, ఎల్లయ్య మహిళా నాయకులు చేన్నమ్మ శంకరమ్మ నరసమ్మ లక్ష్మీదేవమ్మ పాల్గొన్నారు.

చిన్నంబావి : సీఐటీయూ మండల కార్యదర్శి మద్దూరు వెంకటేష్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు వెంటనే తగ్గించాలి సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గూడెం గ్రామంలో గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ2018 ఎన్నికలలో నరేంద్ర మోడీ ప్రతి పేదల అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తాను అని చెప్పి ఇప్పుడు పేదల కడుపు కొట్టి ఆదాని అంబానీ అకౌంట్లో వేస్తున్నాడని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కష్ట జీవుల కూలీల కార్మికుల రైతుల హక్కులను కలరాస్తూ పాలన సాగిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులను పెంచి రెండు వందల రోజులకు పనిదినాలు పెంచాలని ఒకరోజు కూలి రూ.600లు ఇవ్వాలని డీజిల్ పెట్రోలు వంటనూనె ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కామ్రేడ్ గూడెం వెంకటేష్ శాంతమ్మ చెన్నమ్మ చిట్టెమ్మ పద్మమ్మ నారమ్మ దేవమ్మ సువర్ణ తదితర మహిళలు పాల్గొన్నారు.

కొత్తకోట : పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలకు నిరసనగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని జాతీయ రహదారి చౌరస్తా అయ్యప్ప విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండల, పట్టణశాఖల ఆధ్వర్యంలో దాదాపు రెండుగంటల పాటు ఖాళీ సిలిండర్లతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్ పర్సన్ సుఖేసిని, సీడీసీ చైర్మన్ చెన్నకేషవరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు తెలిపారు. మణిపూర్, నాగాలాండ్, త్రిపుర ఎన్నికల ఫలి తాలు వెలువడిన వెంటనే.. వంటగ్యాస్ ధరలుపెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని మండిపడ్డారు. సర్పం చుల సంఘం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసులు, రైతు సంఘం మండల అధ్యక్షుడు గిన్నె కొండా రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భీంరెడ్డి, బీ ఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మార్కెట్ కమిటీ వై స్ చైర్మన్ న్యాయవాది యాదగిరి, కో ఆప్షన్ సభ్యుల సంఘం వనపర్తి జిల్లా అ ధ్యక్షులు జేఎం మిషెక్, మాజీ ఎంపీటీసీ సత్యం యాదవ్, బీఆర్ఎస్ నాయకులు అయ్యన్న, సుభాష్, కౌన్సిలర్లు ఖాజా మైనోద్దీన్, చింతలపల్లి సంధ్య రవీందర్ రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బాబురెడ్డి సభకు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల,పట్టణ శ్రేణులు, ఉద్యమ కారులు, మైనారిటీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పెద్దమందడి : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు.. పెద్దమందడి మండలకేంద్రంలో శుక్రవారం కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న మొండివైఖరికి, పెంచిన సిలిండర్ ధరలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పెద్దమందడి మండల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు జిల్లా రైతు సమన్వయ అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కుమార్ యాదవ్, వైస్ ఎంపీపీ రఘుప్రసాద్, మాజీ ఎంపీపీ మన్యపురెడ్డి ,మండల అధ్యక్షుడు వేణు, జగత్ పల్లి కొండన్న మనిగీల గ్రామ అధ్యక్షుడు వెంకటయ్య, బాలరాజు ,కొండ రవీందర్ రెడ్డి,నర్సింహారెడ్డి చుంచరామ్మని రాములు, పెద్దమందడి మండల పార్టీ అధ్యక్షుడు సేనాపతి, సుఖేందర్ రెడ్డి, బలిజపల్లి సంజీవరెడ్డి పుల్లయ్య యాదవ్ సత్యనారాయణ సాగర్, వివిధ గ్రామాల కార్యకర్తలు, తదితరులు పాల్గొనారు.

చిన్నంబావి : కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధరల పెంపును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ, ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకూ.. మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షుడు గజ్జ ఈదన్న ఆధ్వర్యంలో చిన్నంభవిలో ధర్నా నిర్వహించి మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్యాస్ ధరలు తగ్గించకపోతే మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సంఘం అధ్యక్షులు మద్దిలేటి, మండల నాయకులు.. హర్షన్న యువసేన, సర్పంచ్ లు, ఎంపీటీసీలు కార్యకర్తలు, అభిమానులు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పానగల్ : రెమద్దుల గ్రామ బస్టాండు సెంటర్లో సీపీఎం ఆధ్వర్యంలో పెరిగిన ధరలకు వ్యతిరేఖంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు భగత్, సీపీఎం నాయకులు ఎం వెంకటయ్య , జీ వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, పెరిగిన నిత్యవసర ధరలు, సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎండీ ఖాజా , జీ.మల్లేష్ భాస్కర్ గౌడ్ ,బాల కృష్ణయ్య, బరిగల బాలకిషన్, ప్రసాద్ , ముని రాములు బాలకృష్ణ, లక్ష్మయ్య ,



కొత్తకోటలో..



పాన్‌గల్‌లో..



చిన్నంబావిలో..



పెద్దమందడిలో..

శిక్షణ ప్రారంభం

ఆత్మకూరు : స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ రెండో విడుత శిక్షణలో భాగంగా ఆత్మ కూరు మండలంలోని గుంటిపల్లిలో మూడ్రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మండలఅధ్యక్షుడు బంగారు శ్రీనివాసులు,ఉపాధ్యక్షులు కోటేశ్వర్ ప్రారం భించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ రాజు ,రఘు రమేష్, ఫరీద్, కురుమయ్య తదితరులు గ్రౌండ్ వాటర్ మేనేజ్మెంట్, మరుగు దొడ్ల వాడకం, ఇంకుడుగుంతల నిర్మాణం తదితర వాటిపై క్లుప్తంగా వివరించారు. ఈశిక్షణ మూడ్రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలం మొత్తం 11 గ్రూపులు ఏర్పాటు చేసి , ఒక్కొక్క గ్రూపు 24 ఇండ్లు పరిశీలి ంచాలని పేర్కొ న్నారు. ఈ పరిశీలనలో మరుగుదొడ్ల వాడకం, ఇంటింటికీ మరుగుదొడ్డి, ఇంకుడుగుంతల నిర్వహణ తదితర వాటిని పరిశీలించనున్నట్లు పేర్కొ న్నారు.ఈ శిక్షణ కార్యక్రమానికి వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, వీవోఏలు, ఏపీఓ విజయ భాస్కర్‌రెడ్డి, మండల అభివృద్ధి అధి కారి వెంకటేశ్వర్లు, ఎంపీఓ, నరసింహారావు, ఏపీఎం శ్రీనివా సులు , మహిళా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ ఖాతాలు నిలుపుదల..

ఆత్మకూరు : మండలంలోని బాలకిష్టాపురం, తిప్పడంపల్లి, మేడపల్లి, మూడు గ్రామ పంచాయతీ ఖాతాలను నిలుపుదలగా ఉన్నట్లు ఆయా గ్రామాల సర్పంచులు పేర్కొన్నారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ గత సంవత్సరం జూలై నుంచి ఇప్పటివరకు దాదాపు 7 నెలల నుంచి గ్రామ పంచాయతీ ఖాతాలు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో వివిధ పనులను సొంత డబ్బులతో చేపట్టి డబ్బుల కోసం ఎదురుచూసే పరిస్థితులు దాపురించాయని వాపోయారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఈ విషయంపై సంభదిత అధికారులను అడగగా సాంకేతిక సమస్యల కారణంతో నిలుపుదల ఉన్నట్లు పేర్కొన్నారని వివరించారు. ఎన్ఆర్ఈజీఎస్‌కు అనుసంధానమైనట్లు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత ఉన్నత సాంకేతిక అధికారులు చొరవ తీసుకొని సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామపంచాయతీ ఖాతాలు వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పడంపల్లి సర్పంచ్ బుచన్న, బాలకృష్టాపురం సర్పంచ్ తుకారంనాయక్ పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలను పరిష్కరించాలి


- రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. బాల్యానాయక్

పానగల్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. బాల్యానాయక్ కోరారు. రాష్ట్ర మహాసభలలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై వనపర్తి జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యులు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.ప్రవేశపెట్టిన తీర్మానాలను రాష్ట్ర మహాసభల వచ్చిన ప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల తనవంతు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర కమిటీ బాధ్యతలు అప్పగించిన సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కోసం గిరిజనులు ఐక్యతకు కృషి చేస్తామన్నారు.

విద్యార్థులకు ఫ్యాడ్, పెన్నుల పంపిణీ

ఆత్మకూర్ : వీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా ఫ్యాడ్‌లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు వర్కటం జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం మొత్తంగా రూ. 1,50,000ల ఖర్చుతోఫ్యాడ్లు, పెన్నులు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు దాదాపు 200కు పైగా ప్యాడులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు, విశ్వేశ్వర్,సునీల్ కుమార్ రెడ్డి, కురుమూర్తి ,సతీష్, సాయికుమార్,నరేష్,వెంకటేష్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవచారి, లక్ష్మారెడ్డి, శివకుమార్, ఫౌండేషన్ వాలంటీర్లు అనిల్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామ శివారులోని ప్రియదర్శని జూరాల ఎడమ కాల్వలో దాదాపు 50 సంవత్సరాల వయస్సు గల మగ మనిషి మృత దేహం లభ్యమైనట్లు ఆత్మకూరు ఎస్సై పుట్ట మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాల్వలో నుంచి బయటకు తీసి ఆత్మ కూరు ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ఎవరైనా స్థానికులు గుర్తుపట్టినట్లయితే 8712567032, 8723670630కు సమాచారం ఇవ్వాలని కోరారు. అమరచింత పట్టణవాసులు వెంకటేష్‌గా గుర్తించారు . అయితే వీరి కుటుంబసభ్యులు హైదరాబాదులో ఉన్నట్లు సమాచారం.

ఆహారం, అలవాట్లతోనే ఆరోగ్యం

- కర్నూల్ ప్రజా వైద్యశాల డాక్టర్ బ్రహ్మారెడ్డి



వనపర్తి : ప్రజల ఆరోగ్యం ప్రజల చేతుల్లోనే ఉంటుందని, వారు తీసుకునే ఆహారం, అలవాట్లతోనే ఆరోగ్యం సిద్ధిస్తుందని కర్నూల్ ప్రజా వైద్యశాల ప్రముఖ డాక్టర్ బ్రహ్మారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రజా వైద్యశాల 35 వ వార్షికోత్సవం సందర్భంగా 20 మంది స్పెషల్ ట్రిస్టులతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకు ముందు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం వారి చేతుల్లోనే ఉందని డాక్టర్లు ప్రజలను చైతన్యం చేయాలని డాక్టర్ బ్రహ్మారెడ్డి సూచించారు. హాస్పిటల్స్ కు వచ్చే రోగుల్లో ఒక శాతానికి మాత్రమే డాక్టర్ల వైద్య సేవల అవసరం ఉందన్నారు. రోగాలు రాకుండా సూత్రాలు ప్రజల దగ్గర ఉన్నాయన్నారు. డాక్టర్ మురళీధర్ కుటుంబం ఇక్కడే స్థిరపడి వైద్య సేవలు అందిస్తోండడాన్ని ప్రశంసించారు. అనంతరం వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ వనపర్తి లో 35 ఏళ్ల క్రితం ప్రారంభమైన డాక్టర్ మురళీధర్ కుటుంబం సేవలు ఎంతోమంది ప్రాణాలను కాపాడాయని కొనియాడారు. వనపర్తి లో ప్రముఖంగా ఉన్న వైద్యుల్లో డాక్టర్ మురళీధర్ ఒకరని, ఆయన సహాయ సహకారాలతో వనపర్తి పట్టణంలో పార్కుల నిర్మాణం, పేదలకు మరుగుదొడ్ల నిర్మాణం, వంటి సామాజిక కార్యక్రమాలను చేపట్టారన్నారు. రోగులకు ఆర్థిక పరిస్థితులు బాగో లేకపోయినా వైద్య సేవలు అందించారని, గ్రామగ్రామాన తిరిగి వైద్య సేవలపై సామాజిక అంశాలపై ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. వీరికి వనపర్తి పట్టణ జిల్లా ప్రజలు ఎంతో రుణపడి ఉంటారని తెలిపారు. అనంతరం ప్రజా వైద్యశాల డైరెక్టర్ డాక్టర్ ఎల్ మురళీధర్ మాట్లాడుతూ తన తండ్రి రామచంద్ర రావు నేర్పిన విద్యాబుద్ధులతో పాటు ఆదర్శభావాలను తాము అనుసరించడం వల్లే ఇంత స్థాయికి ఎదిగామని గుర్తు చేశారు. ఇప్పటికే సామాజిక అంశాలతో పాటు పలురంగాల్లో సేవలందిస్తున్నామన్నారు. భవిష్యత్తులోనూ 22 ఎకరాల్లో విద్యాలయాన్ని ప్రారంభించి విద్యను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బర్, బీజేపీ రాష్ట్ర నాయకులు బీ కృష్ణ, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, తెలుగుదేశం రాష్ట్ర నాయకులు అచ్యుతరామారావు, న్యాయవాది భరత్ కుమార్, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ భగవంతు, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగరాజు తదితరులు మాట్లాడారు. డాక్టర్ బ్రహ్మ రెడ్డి, మురళీధర్ దంపతులను పలువురు సన్మానించారు. వివిధ పార్టీలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం




ఆత్మకూరులో..

చిన్నంబావి/ ఆత్మకూరు: చిన్నంబావి మండలంలోని కొప్పునూర్‌లో ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఒక్కరోజు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధి,ంచారు.ఈ కార్యక్రమంలో చిన్నంబావి జెడ్పీటీసీ కేశిరెడ్డి, వెంకట్రామమ్మ, చిన్నారెడ్డిలు విద్యార్థులు బోధనను పరిశీంచారు. కార్యక్ర మంలో పాఠశాల హెచ్ఎం శివశంకర్ మాట్లాడారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా టీ.లోకేష్, మండల విద్యాశాఖ అధికారిగా టీ. జయశ్రీ పాఠశాల ప్రధానో పాధ్యాయు లుగా బీ. సంధ్యతో పాటు కొందరు విద్యార్థులు ఉపాధ్యా యులుగా వ్యవహ రించారు.అలాగే ఆత్మకూరు పట్టణంలోని ప్రగతి హైస్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు.విద్యార్థులు జిల్లా విద్యాధికారిగా అబ్దుల్, ప్రధానోపాధ్యాయులుగా కావేరి, వ్యవహరించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.ఆయా కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ ఆనంద్ యా దవ్, ఎంపీటీసీ తగరం లక్ష్మీ, సింగిల్ విండో డైరెక్టర్ డేగ శేఖర్ యాదవ్, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు చిన్నారెడ్డి, తగరం కురుమయ్య, పాఠశాల చై ర్మన్ నాగరాజు, జెడ్పీ హైస్కూల్ చైర్మన్ తగరం ఉగ్ర నరసింహ, బ్రహ్మం, శాలయ్య, ఉపాధ్యాయులు మస్రీన్ బేగం, మానస, ఆత్మ కూరు పాఠశాల కరస్పాండెంట్ ఫయాజుద్దీన్, టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.



చిన్నంబావిలో..



కంటి వెలుగు సక్రమంగా నిర్వహించాలి : కలెక్టర్

నవతెలంగాణ - ఊరుకొండ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని వైద్యాధికారులు, సిబ్బంది సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఊరుకొండ మండల పరిధిలోని బొమ్మ రాశిపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. కంటి వెలుగు వైద్య శిబిరంలో కంటి శుక్లాలు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ చేయాలని డాక్టర్లకు సూచించారు. దృష్టిలోపం ఉన్నవారికి కంటి అద్దాలు అందజేయాలని మరియు దృష్టిలోపం లేనివారికి సరైన మందులు ఇవ్వాలని.. డాక్టర్లకు, వైద్య సిబ్బందికి పలు రకాల సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కల్మిచర్ల గోపాల్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ సుధాకర్ లాల్, గ్రామ సర్పంచ్ బోయ లక్ష్మమ్మ అంజయ్య మరియు వైద్య సిబ్బంది, గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు ఆకస్మిక తనిఖీ

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

పాఠశాలల్లో చదివే విద్యార్థుల సామర్థ్యాలను గ్రహించి వాటిని వెలికి తీసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల, కేజీబీవీ పాఠశాలను అలాగే మండలంలోని మరికల్, చంద్రకల్ పాఠశాలను జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ఆకస్మిక తనిఖీ చేశారు.

మృతుని కుటుంబానికి నేతల పరామర్శ..

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని బోల్లం పల్లి గ్రామానికి చెందిన భూతరాజు అంజయ్య ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందారు. మృతుని కుటుంబాని మాజి ఎంపీపీ జయ ప్రకాష్ , జీయగుడా కమెల యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్‌లు పరామర్శించారు. మృతుని కుటుంబాన్ని వారు పరామర్శించారు.అనంతరం మృతుని కుటుంబాన్ని కి జక్కుల చిన్న జంగయ్య యాదవ్ రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.వారి వెంట నాయకులు పెద్దులు , నగేష్ ఉన్నారు.

రోగులకు మెరిగైన వైద్య సేవలు అందించాలి



కల్వకుర్తి : ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం సాయం త్రం పటంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సలహా సంఘం సమావేశం ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలు మరియు ఆసుపత్రిలో సౌకర్యాలు రోగుల కంచుకున్న సేవల గురించి సిబ్బందితో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు మంత్రి హరీష్ రావు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి, వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, ఎంపీపీ మనోహర, మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్ చైర్మన్ షాహిద్, డాక్టర్ శివరాం, కౌన్సిలర్ భోజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ పై దాడి ఇద్దరిపై కేసు నమోదు

వెల్దండ : వెల్దండ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా సి. వెంకటయ్య , హోం గార్డ్‌గా కృష్ణయ్య లు విధులకు ఆటంకం కల్గించిన మండల పరిధిలోని కంటోని పల్లి పల్లి గ్రామానికి చెందిన పెద్ది శివ కుమార్ ,జ్యోత్య నాయక్ తండాకు చెందిన వి.శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.వివరాలలోకి వెళితే మండల పరిధిలోని కమటోని పల్లి ,జ్యోత్య నాయక్ తండాకు చెందిన పెద్ది శివ కుమార్, శ్రీనివాస్ లు ఇద్దరు విధి నిర్వహణలో ఉన్న వెంకటయ్య పై గురువారం ఆకృతి గార్డెన్ సమీపంలో రాత్రి ముఖం పై దాడి చేసి గాయపర్చారు. కానిస్టేబుల్ వెంకటయ్య పిర్యాదు మేరకు ఇద్దరిపై సెక్షన్ 332 నాన్ బేలబుల్ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. పెద్ది శివ కుమార్ సిటి ఆర్మ్డు రిజర్వ్ శాఖ లో విధులు నిర్వహిస్తున్నాడు. శ్రీనివాస్ మండల కేంద్రము లో ఉన్న రైస్ మిల్లు నిర్వాహకులుగా పని చేస్తున్నారు. ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ.. పోలీసు విధులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని అన్నారు.

ఆధ్యాత్మికతతో శాంతియుత సమాజం సాధ్యం

తెలకపల్లి : ఆధ్యాత్మికతతో శాంతియుత సమాజం సాధ్యమని ప్రతి వ్యక్తి తమ తోటి వారి పట్ల సహకార గుణాలను పెంపొందించుకోవాలని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో మూడు రోజులుగా కొనసాగుతున్న ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బలుస శ్రీరాములు నిర్వాహకులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులు సమయాన్ని వృథా చేయరాదు

కందనూలు : మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాలల మౌళిక సదుపాయాల కల్పన పనులు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించేందుకు తనిఖీ చేసేందుకు శుక్రవారం డిఈవో తెలకపల్లి, పెద్దకొత్తపల్లి మండలాల్లోని గౌ రెడ్డి పల్లి తెలకపల్లి పెద్దూరు ముష్టిపల్లి మరికల్ పెద్దకొత్తపల్లి ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఈవో పాఠశాలల్లో విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాప్రమాణాలను పరిశీలించారు. పెద్దకొత్తపల్లి కేజీబివిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. కేజీబీవీలో పరిసరాలను పరిశీలించి, నాణ్యమైన రుచికరమైన మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వస్తువులను కల్పించాలని యస్.ఓను ఆదేశించారు.డీఈఓ వెంట మండల విద్యాధికారి చంద్రుడు నాయక్ ఉన్నారు.

తెలకపల్లి : విద్యార్థుల సామర్థ్యాలను వెలికి తీసే విధంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు అన్నారు శుక్రవారం మన ఊరుమనబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని తెలకపల్లి, మండల పరిధిలోని గౌరెడ్డి పల్లి, పెద్దూరు ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు పాఠశాలల్లో విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాప్రమాణాలను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రతి విద్యార్థిలో తనదైన ఒక శక్తి సామర్థ్యం ఉంటుందని ఉపాధ్యాయులు బోధించే సందర్భంలో విద్యార్థుల శక్తి సామర్థ్యాలను గుర్తించి వెలికి తీయడమే కాకుండా అందులో వారిని మరింత ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రుడు నాయక్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్రపటాల తో గ్రామ వనరుల ప్రదర్శన

నవతెలంగాణ -బిజినేపల్లి

మండలంలో అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థులు రావేఫ్ లో భాగంగా వసంతాపూర్ గ్రామంలో రైతు పొలాలను సందర్శించారు. రైతులతో మమేకమై గ్రామీణ భాగస్వామ్యం విశ్లేషణాత్మక పులణంలో భాగంగా గ్రామం అంతా తిరిగి గ్రామపటాని పొలాలను గ్రామంలో ముఖ్యమైన ప్రదేశాలను గ్రామానికి దగ్గరగా ఉన్న వసతులను స్కూలు దగ్గర రైతులకు వివరించారు. కార్యక్రమంలో రావే ఫ్ విద్యార్థులు పి హరిత, ప్రవళిక, సృజన, కావ్య, గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారి కిషోర్ పాల్గొన్నారు

బిఆర్ఎస్ గుండా గిరికి భయపడేది లేదు : బీఎస్పీ

పెద్దకొత్తపల్లి : బిఆర్ఎస్ నాయకుల గుండా గిరికి బీఎస్పీ కార్యకర్తలు, నాయకులు భయపడేది లేదని, నిజాన్ని వెలికి తీయడమే బి ఎస్ పి పార్టీ లక్ష్యం అనీ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో దాదాపు అరగంట సేపు బీఎస్పీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం పరిధలోని జొన్నల బొగుడ గ్రామంలో గురువారం ఆంజనేయ గుడి ఆవరణలో సిసి రోడ్లు నిర్మిస్తున్న సమయంలో పుట్టపాగ రమేష్ అనే వ్యక్తి సిసి రోడ్లు నాణ్యత లేకుండా నిర్మిస్తున్నారనీ బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు పుట్టపాగ విష్ణు , బీఎస్పీ కొల్లాపూర్ సోషల్ మీడియా ఇంచార్జి పుట్టపాగ రాజశేఖర్ , మరియు నాయకులు ఆది కురుమయ్య శంకర్ లు తక్కువ సిమెంటుతో నిర్మిస్తున్నారని కూలీల ద్వారా తెలుసుకొని నిలదీయగా జీర్ణించుకోలేని అధికార పార్టీ బీఆర్ఎస్ గుండా నాయకుల రాళ్లతో కర్రలతో దాడి చేసి తీవ్ర రక్తస్రావం అయ్యేలా గాయపరిచారనీ తెలిపారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.

ప్రభుత్వాన్ని నిలదీసే వారిని గెలిపించండి!

కందనూలు : విద్యారంగ సమస్యల పరిష్కారానికై శాసనమండలిలో ఉపాధ్యాయుల పక్షాన గళం వినిపించడంలో తాను ముందుంటానని కనుక తమ మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని టియస్ యుటిఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వివిధ విద్యా సంస్థల్లో టియస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పి.మాణిక్ రెడ్డి మాట్లాడుతూ టియస్ యుటిఎఫ్ గా గత నలభై సంవత్సరాలుగా విద్యారంగ అభివృద్ధి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరంగా పాటుపడుతున్నామని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో రాష్ట్రకమిటీ సభ్యులు జిల్లా ఉపా ధ్యక్షులు ఎ.చిన్నయ్య, జిల్లా కోశాధికారి జె.బాల్ రాజు జిల్లా పూర్వ అధ్యక్షులు పి.వహీద్ ఖాన్ జిల్లా కార్యదర్శులు ఎస్.చంద్రశేఖర్ పి.మహేష్ బాబు కె.శంకర్, ఎం.శ్రీనివాస్, తిరుపతయ్య,చంద్రమోహన్ రెడ్డి, కురుమయ్య ఆంజనేయులు యాదగిరి కె.పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు అందని వివాహ ప్రోత్సాహమేదీ ?

- ఏళ్లుగా ఎదురుచూపులు.
- వికలాంగులపై ప్రభుత్వం,అధికారులు చిన్న చూపు

నవ తెలంగాణ - అచ్చంపేట

నాగర్ కర్నూల్ జిల్లాలో 2021 నుంచి 2023 ఫిబ్రవరి వరకు ఒక్కరికి కూడ వివాహం ప్రోత్సాహం ఇవ్వలేదు. 60.మంది. సకలాంగులు వికలాంగులు పెళ్లి చేసుకొని ప్రోత్సహం కోసం ఎదురుచూస్తున్నారు. గత మూడు ఏళ్లగా ప్రోత్సాహం నిధులు రావడం లేదు. వీటి కోసం లబ్దిదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

నియమ నిభంధనలు

వివాహం చేసుకునే జంటలో ఒకరు వికలాంగులై ఉండాలి. ఇద్దరికీ మొదటి వివాహం అయి ఉండాలి. వివాహం నాటికి అమ్మాయికి 18, అబ్బాయి కి 21.ఏళ్ళు ఉండాలి. నిబంధనలకు అనుగుణంగా ఆన్ లైన్లో దరఖాస్తు చేయాలి. ప్రింట్ తీసుకొని మహిళా శిశు , దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలోపెళ్లి చేసుకున్న ఏడాదిలోగా దరఖాస్తులు చేసుకోవాలి. పుట్టిన తేదీ, ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డులు , ఆధార్ కార్డులు , వివాహ రిజిస్ట్రేషన్ పత్రం , నివాసధృవీకరణ పత్రము, సదరం పత్రం , పెళ్లి పత్రిక వివాహాన్ని ధృవీకరించే ఫోటోలు, గ్రామ కార్యదర్శి, రెవెన్యూ అధికారి అధికారికంగా ధ్రువీకరించిన పత్రం,



వివాహ పత్రాలను జత చేయాలి.ఈ బహుమతి అందుకు నేటప్పుడు ఇద్దరి కలిసి ఉండాలి కలెక్టర్ ఆదేశాల మేరకు నిజనిర్ధారణ జరిగిన తర్వాత బహుమతి అందజేస్తారు.



ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వికలాంగులకు అందించ వలసిన వివాహం ప్రోత్సాహం నిధులను వెంటనే విడుదల చేయాలని వికలాంగుల దంపతులు డిమాండ్ చేస్తున్నారు.

2021లొ వివాహం ప్రోత్సాహం కోసం దరఖాస్తు చేశాను

నేను సకాలాంగురాలు ను వివాహం చేసుకున్నాను. ప్రోత్సాహం నిధి కోసం 2021.లో అన్ లైన్ లో దరఖాస్తు చేశాను. రెండు ఏళ్లగా కార్యాలయం చుట్టు తిరుగుతున్నాను. అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. కొన్ని సార్లు ప్రభుత్వం ఇవ్వనిది మేము ఎక్కడి నుంచి ఇవ్వాలని కొపగించుకుంటున్నారు. హేళన గా చూస్తున్నారు.

అంజి వికలాంగుడు కొల్లాపూర్.

ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదు.

వికలాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే ప్రభుత్వం ప్రోత్సహిం కింద లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. 2021 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదు. 36.మంది దరఖాస్తులకు సంబంధించిన నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. నిదులు విడుదల కాగానే దంపతులకు ఖాతా లో జమ చేస్తాం.

డి దబ్ల్యూ ఓ, వెంకటలక్ష్మి, నాగర్ కర్నూల్

వికలాంగులను వివాహం చేసుకుంటే ప్రభుత్వం ప్రోత్సహాక బహుమతి (మ్యారేజ్ గిఫ్ట్ అవార్డు) అందజేస్తూ.. వికలాంగులకు మనోధైర్యం కల్పించడం ఈ పథకం ప్రవేశ పెట్టారు. కానీ అమలు చేయడం లో పాలకులు,అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. గతంలో ఈ ఆర్థిక సహాయం రూ 50,000 ఉండేది. 2019 లో లక్షల పెంచారు. వికలాంగులు కళ్యాణ లక్ష్మి పథకానికి సంబంధం లేకుండా దరఖాస్తులు చేసుకున్న దంపతులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తారు. అదనంగా కళ్యాణ లక్ష్మీ కింద దరఖాస్తులు చెసుకొవచ్చు కానీ అవగాహన లేక పోవడం తొ రెండు పతకాలు లబ్ధి జరుగక నష్టపొతున్నారు. అవగాహన కల్పించడంలో సంబంధించిన శాఖ అధికారులు విఫలం అయ్యారు. పెళ్ళిలు చేసుకొని ఏళ్ళు గడుస్తున్న ప్రోత్సాహం నిధి రాకపోవడంతో వికలాంగుల ఆందోళన చెందుతున్నారు.

ప్రజావాణిలో పలుసార్లు ఫిర్యాదు చేశాం

పలుసార్లు ప్రజావాణిలో పల సార్లు ఫిర్యాదు చేశాం.వికలాంగులను సకాలాంగులు వివాహం చేసుకుంటే ప్రోత్సాహం కింద లక్ష రూపాయలు ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నారు. కాని అమలు చేయడం లేదు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపించి నిధులను విడుదల చేయాలి.

గౌతమ్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు.

కోడేరు ఎస్ఐ ని వెంటనే సస్పెండ్ చేయాలి



కోడేరు : కోడేరు ఎస్ఐ నరేందర్ రెడ్డిని సస్పెండ్ చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 9న పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేయనున్నట్లు సీపీఐ(ఎం) నాయకులు తెలిపారు. గత నెల 23న కోడేరు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నరేందర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీపీఐ(ఎం) జిల్లా నాయకులు పి నరసింహపై దురుసుగా ప్రవర్తించడమే గాక సెల్ఫోన్ లాక్కొని పోలీస్ స్టేషన్ నుండి బయటికి గెంటి వేయడంపై ఎస్ఐ ని సస్పెండ్ చేయాలని కోరారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 6 నుండి కోడేరు మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ నిర్ణయించిందన్నారు. ఆరు నుండి తొమ్మిది వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తూ 9వ తేదీన పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించాలని శుక్రవారం కోడేరు మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఎం మండల కమిటీ నిర్ణయించినట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు తెలిపారు. ఎస్ఐ నిరంకుశ ధోరణిపై తప్పుడు పద్ధతులపై ఇప్పటికే ఉన్నతాధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తక్షణమే ఎస్సై నరేందర్ రెడ్డిని సస్పెండ్ చేయాలని లేకపోతే ప్రత్యక్ష ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పి నరసింహ, మండల కమిటీ సభ్యులు ఎండి మాలిక్, వెంకటమ్మ ,ఈశ్వర్ ,పి రవి, సిపిఎం నాయకులు బిచ్చన్న, రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : సీపీఐ(ఎం) జిల్లా నాయకులు నరసింహ పై కోడేరు ఎస్ఐ అనిచిత వ్యాఖ్యలు చేయడం సరియైన పద్ధతి కాదని వారిపై చర్యలు తీసుకొని తక్షణమే సస్పెండ్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు బండపల్లి బాలస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం వంగూరు మండల తాహాసిల్దార్ రాజు నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య అశోకు వెంకటయ్య సత్యనారాయణ సుధాకర్ సత్తయ్య మల్లేష్ తదితరులు ఉన్నారు.

అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించకపోతే నిరవేదిక సమ్మెకు సిద్ధమవుతాం

నవ తెలంగాణ- కందనూలు



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి రంగంలో పనిచేస్తున్న 70 వేల మంది అంగన్వాడీ టీచర్లు ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ ఉద్యోగ భద్రత కనీస వేతనం 26,000 తదితర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 72 గంటల సమ్మెలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మూడో రోజు బాబు జగ్జీవన్ రామ్ భవన్ నుండి ర్యాలీ నిర్వహించి అనం తరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం జాయింట్ కలెక్టర్ మోతిలాల్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మార్చి. ఒకటి. రెండు. మూడు. తేదీలలో ఐసిడిఎస్ రక్షణ అంగ న్వాడి ఉద్యోగుల సాధన కోసం జరుగుతున్న 72 గంటల సమ్మెలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో వందలాదిమంది అంగన్వాడి టీచర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీగా బయలు దేరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని మహా ధర్నా నిర్వహించారు. .ఈ సంద‌ర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడి వ్యవస్థ ఏర్పడి 65 సంవత్సరాల దాటుతున్న అందులో పని చేసే ఆయాలకు కానీ టీచర్లకు గానీ ఎలాంటి సౌకర్యాలు లేకపోవడం పాలకుల యొక్క పనితీరుకు నిదర్శనమని ఆమె అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వర్గం పర్వతాలు సహాయ కార్యదర్శి పొదిల రామయ్య,ఉపాధ్యక్షులు మల్లేష్,జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్ ,అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు, మాసమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతమ్మ, ఐద్వా జిల్లా కార్యదర్శి కే గీత ,ప్రాజెక్టు అధ్యక్షురాలు రజియా, కార్యదర్శి చంద్రకళ, సువర్ణ, నర్మదా, వెంకటమ్మ ,యాదమ్మ బాలకృష్ణ ,విజయలక్ష్మి కృష్ణవేణి, అంజనమ్మ ,కౌసల్య ,జయమ్మ సుచిత్ర, యాదమ్మ, మంగమ్మ, అలివేల,జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'కేంద్రం చేసే మోసాలను ఎండగడతాం '



కందనూలు : ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికలు అయిపోయిన వెంటనే ప్రతిసారి గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం కేంద్ర ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ధ్వజమెత్తారు.శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట మహిళలతో కలిసి ధర్నా నిర్వహించి వంటావార్పు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి , జడ్పి చైర్మన్ శాంత కుమారి ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

కోడేరు : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎండగడతామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దు రెడ్డి రఘువర్ధన్ రెడ్డి అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రైతులను నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుల, మత ద్వేషాలను రెచ్చగొడుతూ చిచ్చు రేపుతు మరోపక్క నిత్యవసర సరుకులు, వంట గ్యాస్, డీజిల్ ,పెట్రోల్ ధరలపై ధరలు పెంచుతూ పోతూ పేద ప్రజల, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందని, బిజెపి ప్రభుత్వానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని, జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి నాగరాజు అన్నారు.పెద్దకొత్తపల్లి మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసనగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి నాగరాజు ,సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణవేణి రాములు ,రామ్ నాయక్, ఉపసర్పంచులు ఎల్లయ్య ,అజయ్ కుమార్, ఎంపీటీసీలు ప్రతాపరెడ్డి, కల్వకోలు ఎంపిటిసి వెంకటస్వామి, కల్వకోల్ సర్పంచ్ ఉజ్వల శివ, కల్వకోల్ టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బంగ్రోత్ శ్రీనివాసులు, కొత్తపేట సింగిల్ విండో ఉపాధ్యక్షులు రాము యాదవ్, మండల టిఆర్ఎస్ నాయకులు జక్కుల నరసింహ, తగిలి వెంకటస్వామి, సోమిశెట్టి రాజశేఖర్, విజయకుమార్ ,శ్రీధర్ రావు ,ధర్మారెడ్డి సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : రెండు మూడు నెలలు కాకముందే వంట గ్యాస్ పై ధరలు పెంచడం చాలా సిగ్గుచేటని టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు గణేష్ రావు జిల్లా కోఆప్షన్ సభ్యులు హమీద్ అన్నారు. శుక్రవారం వంగూరు మండల కేంద్రంలోని పాత ఐఓబి బ్యాంక్ దగ్గర వంట గ్యాస్ పై ధరలు తగ్గించాలని నిరసన వ్యక్తం చేశారు. కల్వకుర్తి మార్కెట్ కమిటీ మెంబర్ మంద రాజేందర్ రెడ్డి పుల్లయ్య యాదవ్ రాజా రంగారావు హరినాథ్ సంపతి రాజేందర్ రెడ్డి ఎల్లాగౌడ్ రవి యాదవ్ నాగేష్ దామోదర్ బాలయ్య నారయ్య ఉన్నారు.

కందనూలు : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ల ధర తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు శుక్రవారం నిరసన కార్యక్రమం చెశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు , హెచ్ ఆనంద్ జీ, వార్ల వెంకటయ్య కె , కేశవులు గౌడ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పి కృష్ణాజీపిఐ మండల కార్యదర్శి మర్యాద వెంకటయ్య నాగర్ కర్నూల్ టౌన్ సహాయ కార్యదర్శి రామస్వామి, గోపి చారి, శేఖర్ పాల్గొన్నారు.

వెల్దండ : కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలకు వ్యతిరేకంగా శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మహిళలతో కలిసి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి విజయ జైపాల్ నాయక్ , బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, సీనియర్ నాయకులు గోపాల్ నాయక్,కార్డు రామ్,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎండీ అలీ, సర్పంచ్ పత్య నాయక్, నాయకులు ఆనంద్,డీలర్ వెంకటయ్య,బాల్ చెన్నయ్య, గజిని శ్రీను,దేవేందర్,వెంకటేష్ ముదిరాజ్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : నరేంద్ర మోడీ ప్రభుత్వానికి పోయేకాలం దగ్గర పడ్డందునే ధరల మీద ధరణి పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తు న్నారని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతు గంటి రాములు విమర్శించారు. వంట గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కల్వకుర్తి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, మున్సిపల్ చైర్మన్ సత్యం సింగల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సూర్యప్రకాష్ రావు పాల్గొన్నారు.

అచ్చంపేట : ప్రజా వ్యతిరేక విమానాలను కేంద్రం మానుకొవాలని , వంటగ్యాస్ , నిత్యవసర ధరలు అదుపు చేయడం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పూర్తిగ నిర్లక్ష్యం వహుస్తున్నారని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు అన్నారు. శుక్రవారం పట్టణంలో తన నివాసం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎనిమిదేళ్లలో వంటగ్యాసు ధరలు.. మహిళ కళ్ళల్లో కన్నీరు తెప్పిస్తున్నాయని అన్నారు. 140 కోట్ల జనాభా గల భారతదేశంలో బిజెపి ప్రభుత్వం సంక్షేమం గాలికి వదిలేసిందని, అభివృద్ధి పేరుతో ఆదాని వంటి బలనేతలను పెంపొందిస్తున్నారని మండిపడ్డారు.కార్యక్రమంలో శరన్ గౌడ్ , సతీష్ , నిరంజన్, పరశురాం తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న గ్రామ దేవత ఉత్సవాలు

తెలకపల్లి : మండల కేంద్రంలోని కొలిచే వారికి కొంగుబంగారంగా నిలిచిన గ్రామ దేవత ఈదమ్మ తల్లి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి బోనాల ఊరేగింపు, మహిళల పూనకాలు విశేష ఆకర్షణగా నిలిచింది గత నాలుగు రోజుల నుంచి గ్రామంలోని రజక సంఘం ఆధ్వర్యంలో ఈదమ్మ దేవత ఉత్సవాలు నిర్వహించారు. అనంతరంఅన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో రజక సంఘం నిర్వాహకులు గ్రామ దేవత కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు

విద్యార్థులకు స్టీల్ బౌల్స్ వితరణ.

కందనూలు : వాసవి క్లబ్ నాగర్ కర్నూల్ జోన్ చైర్మన్ అఫీషియల్ విజిట్ వాసవి క్లబ్ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జోన్ చైర్మన్ బాదం పూర్ణిమ శివకుమార్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆరో తరగతి విద్యార్థులకు స్టీల్ బౌల్స్ అందజేశారు. కార్య క్రమంలో బాదం పూర్ణిమ శివకుమార్ , ప్రధానోపాధ్యాయురాలు లత, స్థానిక వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చిగుళ్లపల్లి జ్యోతి రమణ కుమార్ కంచర్ల సంపూర్ణ శ్యాంసుందర్, కోశాధికారులు, పొల అర్చన రవికుమార్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

ఇంటింటికీ టీడీపీ

- అచ్చంపేట : టీడీపీ ఇంటింటికి ప్రచారంలో భాగంగా క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, అచ్చంపేట నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ మోపతయ్య తెలిపారు. పట్టణంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సభ్యత్వం నమోదు ప్రారంభించారు. కార్యకర్తలకు క్రియాశీల సభ్యత్వ నమోదు పత్రాన్ని అందించారు.కార్యక్రమంలో అచ్చంపేట పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ,టీడీపీ నాయకులు కాశన్న, మల్లేష్, వెంకటరమణ, ఆంజనేయులు, అల్లాజి, ఎట్టయ్య, బరపటి బాబు, పాండు, రాజు, అశోక్, తదితరులు ఉన్నారు.

ప్రమాద అంచున గుంత

- రాకపోకలకు కాలనీవాసులకు ఇబ్బందులు

నవ తెలంగాణ- వంగూరు



నడిరోడ్డు పై ప్రమాద భరితంగా ఇలా ఉంటే రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద భరితంగా ఉన్నటువంటి ఈ గుంతలో చిన్నపిల్లలు పడే అవకాశాలు ఉన్నాయని భయాందోళన చెందుతున్నారు. మొన్నటికి మన్న ఓ మండల లీడర్ యొక్క కారు ప్రమాదానికి గురై టైరు పలిగిన సంఘటనల చోటు చేసుకున్నది. ఇలాంటి ప్రమాద భరితంగా ఉన్నటువంటి గుంత అధికారులకు పాలకులకు కనిపించటం లేదా అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు లేక పాలకులు చొరవ తీసుకొని ఈ కల్వర్టు పనులు చేపట్టాలని కోరారు.

పేదలను వేధిస్తున్న మోదీ సర్కారు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కేంద్రంలోని మోడీ సర్కార్ ధరలు పెంచుతూ పేదల నువ్వు వేధిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం సాయంకాలం తెలంగాణ చౌరస్తాలు సిలిండర్ ధరలు తగ్గించాలంటూ చేపట్టిన నిరసన కార్యక్రమంలో కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల ఉసురుపోసుకుంటున్న మోడీపై విమర్శలు చేశారు. బిఆర్ఎస్ నాయకులు ధర్నాల డ్రామాలు కట్టిపెట్టి రాజస్థాన్, చత్తీస్‌గడ్ కాంగ్రెస్ ప్రభుత్వాల మాదిరిగా తెలంగాణలో కూడా 500 కే సిలిండర్ ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీని డిమాండ్ చేశారు.మోదీ ప్రభుత్వం అడ్డగోలుగా వంటగ్యాస్ ధరలను పెంచి సామాన్యుల నడ్డివిరుస్తోందని విమర్శించారు. బీజేపీ పాలనతో మళ్లీ కట్టెల పొయ్యి వైపు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని, ఆడబిడ్డల ఉసురుపోసుకుంటున్న మోదీ సర్కాను సాగనంపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ , జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి సిజె. బెనహర్ గారు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి. వసంతా రాఘవేందర్ రాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబా, జిల్లా అధ్యక్షుడు అవేజ్, మహబూబ్నగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జే. చంద్రశేఖర్ ,కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ విభాగాల కాంగ్రెస్ అధ్యక్షులు, టౌన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థన్ని పెంచేందుకే తొలి మెట్టు

నవతెలంగాణ- పెంట్ల వల్లి

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల రామకృష్ణారావు నోడల్ అధికారి శ్రీనువాసులు క్లస్టర్ అధికారి వెంకటేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లోనే అమలు చేస్తున్న తొలిమెట్టు రికార్డులను విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. తెలుగు రెండవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి అధికారులు సంతృప్తి చెందారని తెలిపారు.గణితంలో ఆంగ్లంలో ఇంకా విద్యార్థులు సామర్థ్యాలు మెరుగు పడవలసిన అవసరం ఉంది అని ఉపాధ్యాయులకు సమావేశంలో సూచిం చారని తెలిపారు. కార్యక్రమంలో సిఆర్పి రాజేందర్ గౌడ్ మరియు ప్రధానో పాధ్యాయులు బలరాముడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.కలెక్టర్‌గా మన్సూర్ పాషా ,జిల్లా విద్యాధికారిగా ఎన్.బి గణేష్ మండల విద్యాధికారిగా- భీమేష్ ప్రధానోపాధ్యాయులుగా రాకేష్ ,ఉపాధ్యాయులుగా చరణ్, గౌతమి, కృష్ణ, రోహిత్ సాగర్, విజయ్, కార్తీక్, రాజేశ్వరి, పూర్ణిమ, అంజలి, విష్ణు, సంధ్య, ఇందిరమ్మ, తదితరులు వ్యవహరించారు.

రాష్ట్రసభల పోస్టర్ల విడుదల

నవతలంగణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని హరిత టూరిజం హెూటల్‌లో ఈ నెల 9న జరిగే దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మహాసభల పోస్టర్లను గురువారం మల్దకల్ మండల జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ రాజారెడ్డిలు వేర్వేరుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్టుల ఫోరం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు వెంకటన్న మాట్లాడుతూ మొదటి సారి గద్వాల జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున దళిత జర్నలిస్టులందరు కలిసి మహాసభలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సభలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత జర్నలిస్టులు హాజరుకావడం జరుగుతుందని తెలిపారు. ఈ సభలకు



జర్నలిస్టులు తప్పకుండా హాజరుకావాలని జెడ్పీటీసీ, ఎంపీపీలను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టులు శాంతిరాజు, చిన్న కిష్టన్న, బిజ్వారం తిరుమలేష్, రజినీకాంత్, సుగంధర్ నాథ్, సత్యం పాల్గొన్నారు.

నేడు వ్యాపార సంస్థల దుకాణాలు బంద్

ధరూర్ : గద్వాల్ పట్టణంలోని కిరాణం, వస్త్ర(రెడ్డి అండ్ టైక్స్ టైల్స్, టిఫిన్ సెంటర్ లు, లేడిస్ కార్నర్, మొబైల్స్, ఇతర అన్ని రకాల దుకాణాల యాజమానులకు తెలియజేయడం ఏమనగా. గద్వాల్ పట్టణం రోజు రోజు అభివృద్ధి వైపు పరుగెడుతుంది. కాని స్థానికేతరుల వల్ల దుకాణాల ఓనర్లు బిల్డింగ్ ఓనర్లు లోకల్ వాళ్లకు కాకుండా నాన్ లోకల్ వాళ్లకు అద్దెలు ఇస్తున్నారు. దీనివల్ల లోకల్ వాళ్ల బిజెనెస్ దెబ్బతినడమే కాకుండా లోకల్ వాళ్లకు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. మనమంతా యూనిటితో ఉండినాన్ లోకల్ వాళ్లకు షాప్స్ ఇవ్వకుండా అడ్డుకోవల్సిన అవసరం ఉంది. కావున శనివారం నేడు గద్వాల్ లోని వ్యాపారస్థులందరు స్వచ్ఛందంగా బంద్ పాటించాలని కోరుతున్నారు.

వాహనాలను తనిఖీ

నారాయణపేట టౌన్ : ఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో శుక్రవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ఆర్సీ, లైసెన్స్ ,ఇన్సూరెన్స్, పొల్యూషన్స్ మొదలగు పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. వాహనాలు దొంగతనాలు జరగకుండా వాహనాలకు ప్లేట్ నంబర్లు కచ్చితంగా ఉండాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సీటు బెల్టు, హెల్మెట్ ధరించాలని రాజ్ డ్రైవింగ్ చేయరాదని పరిమిత వేగంలో వాహనాలు నడపాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని పోలీసులు వాహనదారులకు సూచించారు. డ్రైవ్ చేసేటప్పుడు సెల్ఫోన్ వాడ రాదని గూడ్స్ వాహనాలు ఓవర్ లోడ్ వేసుకోకూడదని ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను, విద్యార్థులను ఎక్కించుకోరాదని హెచ్చరించారు.

మధ్యాహ్న భోజనాన్ని జెడ్పీటీసీ పరిశీలన

గట్టు : మండలంలోని మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు అనంతర ఆమె విద్యార్థులకు అందిస్తున్న భోజనంపై అడిగి తెలుసుకున్నారు అంతేకాకుండా వంట ఏజెంట్ కూడా భోజనాన్ని విద్యార్థులకు సరిపడా విధంగా వడ్డించాలని తెలిపారు. అదేవిధంగా మెనూ ప్రకారంగానే భోజనం పెట్టాలని వంట ఏజెన్సులకు సూచించారు. ఆమెతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎం సూపరిటెండెంట్ లను సస్పెండ్ చేయాలి

గట్టు : డాక్టర్ ధరావత్ ప్రీతి మృతికి కారణమైన వారిని శిక్షించాలని బహుజన సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గం అధ్యక్షులు బలిగేరా రాజు అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలకు, స్త్రీలకు రక్షణ లేకుండా పోతున్నదని, గిరిజన తండాల నుంచి ఇప్పుడిప్పుడే చదువుకొని బయటికి వస్తున్నటువంటి మహిళలను ఈ రకంగా వేధింపులకు గురి చేసిన సైఫ్ ను చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎల్కూర్ అనిల్ కుమార్, గద్వాల్ నియోజకవర్గం సెక్రటరీ చింతరేవుల ముని, సవరన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

గట్టు : మండలం పరిధిలోని మాచర్ల గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రెండు రోజుల క్రితం జరిగిన సైన్స్ డేలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంత నాయుడు హాజరై మాట్లాడుతూ క్రమశిక్షణ తో పాటు బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా విద్యార్థులకు అండగా నిలిచిందని తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు సైన్స్ డే సందర్భంగా పాల్గొన్న ప్రతి విద్యార్థి కూడా బహుమతులతో పాటు నోట్ బుక్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసిములు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కరాదీపికల పంపిణీ

ఊట్కూర్ : ఊట్కూర్‌లోని మండల వనరుల కేంద్రంలో పదో తరగతి విద్యార్థులకు సంబంధించిన కరదీపికలను మండలంలోని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు పంపిణీ చేసినట్లు సీఆర్పీ రాజశేఖర్ గౌడ్ తెలిపారు . 10వ తరగతి విద్యార్థులకు కరదీపిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వనరుల కేంద్రం సిబ్బంది హస్మత్ తోపాటు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ తో వివిధ జర్నలిస్ట్ యూనియన్ల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ వల్లూరు క్రాంతికి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వీలైనంత త్వరలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

ఇండియన్ ఆయిల్ పెట్రోల్ డీజిల్ కంపెనీ నిర్లక్ష్యం

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం కోడూరు గ్రామంలో వెలసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ గత కొన్ని రోజుల నుంచి డిస్పే పని చేయకపోవడంతో డీలర్ కంపెనీకి ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించక పోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని వాహనదారులు వాపోతున్నారు. ఇటిక్యాల మండలం కర్నూలు ప్రాంతాల నుండి ప్రధాన రహదారిగా ఉండే మార్గంలో ఇక్కడే నమ్ముకుని వాహనా దారులు వస్తుండగా డిస్పే పనిచేయకపోవడంతో ఇబ్బందులకు గురి అవుతున్నారు.

గట్టు ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సు నిర్లక్ష్యం

నవతెలంగాణ- గట్టు

మండల కేంద్రంలోని ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పురిటి నొప్పులు రావడంతో మాచర్ల గ్రామానికి చెందిన శశికళ డెలివరీ కోసం 10: 40 అవుతున్న ఆసుపత్రిలో వచ్చింది అయితే అక్కడ డాక్టర్లు ఎవరు లేకపోవడంతో నర్సులు కూడా ఎవరు పట్టించుకోవడం పట్టించుకోలేకపోవడంతో డెలివరీ వారండోలను డెలివరీ అయినది దీంతో విషయం తెలుసుకున్న జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాచర్ల బుడకల ప్రకాష్ ప్రభుత్వ ఆసుపత్రులను పర్యేవెక్షించాలి ప్రభుత్వ ఆసుపత్రులను బలో పేతం చేయాలీ అనంతమైన మాట్లాడుతూ గ్రామాలలో ఆర్.ఎం.పి డాక్టర్ లకు వచ్చిన ఒపిలలో 5% కూడా ఎంబిబిఎస్ డాక్టర్ లు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు రావడం లేదు ఆయన అన్నారుప్రజలకు వైద్యం అందించడంలో జిల్లా వైద్య శాఖ నిర్లక్ష్యం 10 గంటలకు సమయంలో మాచర్ల గ్రామానికి చెందిన శశికళ గర్భవతి డెలివరీ కోసం గట్టు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ఆసుపత్రిలో నర్సు పట్టించుకోలేనందున శశికళ నొప్పులు ఎక్కువై తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కాని బెడ్ కూడా ఇవ్వకుండా అలాగే ప్రభుత్వ ఆసుపత్రి హాలులోనే డెలివరీ కావడం జరిగింది డ్యూటీ నర్సు నిర్లక్ష్యంతో శశికళ తీవ్ర ఇబ్బందులు పడ్డారు డ్యూటీ నర్సు మీద చర్యలు తీసుకోవాలని అన్నారు ఇలాంటివి పునవృతం కాకుండా చూడాలని రెక్కడితే కాని డొక్కాడని పేదవారు వస్తుంటారని చరవాణిలో జిల్లా వైద్య అధికారికి పిర్యాదు చేస్తానని ఆయన అన్నారు ఆసుపత్రిని పర్యవేక్షించాలని సమయానికి రాని , నిర్లక్ష్యం చేసే సిబ్బంది మీద చర్యలు తీసుకోవాలనీ అన్నారు ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతానికి కృషి చేయాలని అన్నరు అదే విధంగా ఆసుపత్రిలో ఉన్న నర్సులకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీస్ కు ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించారు ఆయనతోపాటు ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం గట్టు మండల అధ్యక్షుడు రాయపురం డొల్ల తిమ్మప్ప, బాధిత భర్త దేవరాజు, గాబ్రియేల్ ఉన్నారు.

దాహం.. దాహం

- ఆ కాలనీలో నీటి సమస్య తీరదా
- గత ఆరు నెలలుగా ఇదే పరిస్థితి నీటి సమస్య తీరదెన్నడు

నవతెలంగాణ - ధరూర్

గద్వాల పట్టణంలోని 36 వ వార్డు పరిధిలోని ఓ కాలనీలో నీటి కోసం గత ఆరు నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గతంలో సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను చూసి ఒక వారం పాటు మంచిగా నీటి సరఫరా చేసిన నేడు అంతే తంతు కొనసాగుతోంది. లైనమైన్ లకి చేప్పితే మేము పైన ఉన్న అధికారులు చేప్పితే మేము విడుస్తాం అంటున్నారు. పైన ఉన్న అధికారులు ఏవరు వీరికి ఆ కాలనీలో ఉన్న ప్రజల గోడు వినిపించింద అని అంటున్నారు. గతంలో నుంచి కూడా ఇదే తంతు నడుస్తోంది కానీ ఎవరు పట్టించుకోవడం లేదు అంటు ప్రజలు వాపోతున్నారు. ఇంటింటికీ కోళాయి ఉన్న ఏమీ ప్రమోజనం లేదని వాపోయారు. గతంలో లాగా కాకుండా ఉదయం పూట నీటి సరఫరా చేస్తే సరిపోతుందని అంటున్నారు. మద్యాహ్నం పూట విడిస్తే ఎవరు లేకుంటరు ఆ కాలనీలో ప్రజలందరూ వివిధ పనుల నిమిత్తం పోతు ఉంటారు. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పైన ఉన్న అధికారులు ఎవరో తొందరగా స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ కాలనీ వాసులు కోరుతున్నారు.

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూర్ లోని పాతపేట వీధిలో నీటి ఎద్దడి ఏర్పడడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలతోపాటు పశువులకు నీళ్ల కరువైపోయాయని పేర్కొన్నారు.



ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. పాతపేట ఏరియాలో వెంటనే సంబంధిత అధికారులు స్పందించి నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని, పశువులకు దాహం తీర్చడానికి నీటితొట్టిలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

సర్పంచ్ వివరణ

స్థానిక సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ నీటి నివారణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి లేకుండా గ్రామంలో ఉన్న బోర్లను మరమ్మతులు చేయించడం జరుగుతుందన్నారు కొన్నింటిని మరమ్మతులు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మరి కొన్నిటిని మరమ్మతులు త్వరలోనే చేపట్టనున్నట్లు తెలిపారు.

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలి

నారాయణపేట టౌన్ : గత మూడు రోజులుగా సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ముందు అంగన్వాడీలు నిర్వహించిన సమ్మెకు శుక్రవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి హాజరై సమ్మెకు ముఖ్య వక్తగా హాజరై మద్దతు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత గ్రాటివిటీ అమలు చేయాలని రిటైర్మెంట్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించకపోతే ప్రగతిభవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. అంగన్వాడి కేంద్రాలకు ప్రమాదకారిగా మారిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ కార్మికులను కట్టు బానిసత్వంలోకి అన్నిటే లేబర్ కోడులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



ప్రభుత్వ టీచర్లతో సమానంగా అంగన్వాడి టీచర్ల వేతనాలు ఇవ్వాలని అన్నారు. సమ్మె శిబిరానికి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పేట జిల్లా అధ్యక్షురాలు శశికళ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా నాయకులు జి. వెంకట్రామ రెడ్డి ,బలరాం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల జిల్లా నాయకులు ఆంజ నేయులు, జోషి ,గోవిందరాజు, శంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి పవన్ వెంకటేష్ పేట మద్దూర్ మక్తల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు లెవెల్ నాయకులు పుష్ప లక్ష్మి ఇందిరా మంజుల గిరిజ వెంకటలక్ష్మి సునంద భారతి ప్రసన్న చంద్రకళ తదితరులు ప్రసంగించారు. జిల్లాలోని 13 మండలాల పరిధిలోని అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కలెక్టరేట్ కార్యాలయం నరసింహారావు కు వినతి పత్రాన్ని సమర్పించారు.

ధరూర్ : అంగన్వాడీలకు గ్రాడ్యువిటి అమలు చేసి రిటర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని అంగన్‌వాడీలు టీచర్లు అన్నారు. మూడు రోజుల పాటు సమ్మెలో భాగంగా శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెండో రోజు సమ్మె నిర్వహించి ర్యాలీగా వెళ్లి కలెక్టర్ ఈవో కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీవీ నర సింహ , ఏ మెలమ్మ , మాధమ్మ , రేణుక, మౌనమ్మ , నరసమ్మ , సీతమ్మ ,లక్ష్మి , సలో మీ, ఫరీదా బేగం , యస్మిన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

గట్టు : కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించి పేద ప్రజలకు ఉపశమనం కలిగించాలని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు వీవీ నరసింహ ఆధ్వర్యంలో గట్టు బస్టాండ్ ఆవరణలో సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వీవీ నరసింహ, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏ నర్మదా ,సీపీఎం మండల కార్యదర్శి ఆంజ నేయులు, ప్రభుదాసు, లక్ష్మన్న, స్వామి, చంద్రా ముడు, జయన్న, లక్ష్మిసరస్వతి, తిమ్మక్క పాల్గొ న్నారు.

ఉండవల్లి : ప్రజా వ్యతిరేక విధానాలను బీజేపీ ప్రభుత్వం అమలువరస్తుందని సీఐటీయూ తెలంగాణ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఉండవెల్లి మండల కేంద్రంలోని కేంద్ర ప్రభుత్వంపై సామాన్య మానవుల భారంగా సిలిండర్ ధరలు పెంచి జరగబోయే మహిళా దినోత్సవం సందర్భంగా కానుకగా మహిళలు గాని ఇచ్చినట్లు వారి విమర్శించారు. ధరలు పెంచి గ్యాస్ పెట్రోలు డీజిల్ వంటి ధరలు సామాన్యులకు భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తపరిచారు.8 సంవత్సర పరిపాలనలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు జీవనష్టాన్ని కలిగించే పని చేసిందని వారు పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలు సిలిండర్ కొనుగోలు చేయలేక కట్టల పొయ్యికే అలవాటు పడే పరిస్థితి మొదటికే తీసుకొచ్చిందని వారన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం పనితీరు మార్చుకోకపోతే సిఐటి ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని వారు



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలీ వెంకట్ రాములు అశోక్ జాను నాగరాజు శ్రీనివాసులు రాములు స్వాములు మహేష్ పాల్గొన్నారు.

ఇటిక్యాల : మండలంలోని కొండేరు గ్రామంలోని మాజీ పార్లమెంట్ సభ్యులు ఢిల్లీ అధికార ప్రతినిధి డాక్టర్ మందా జగన్నాథం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారత దేశ ప్రధానిగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సమర్థుడని అన్నారు. సామాన్యుల జీవనం బీజేపీ వైఖరితో పెను బారంగా మారిందని, మరోసారి గ్యాస్ ధర రూ.50లు పెరగడంతో, నిత్యావసర ధరల పెంపుపై మండి పడ్డారు... బీజేపీ పాలన సామాన్యులకు ఇబ్బంది కరంగా ఉందన్నారు. ప్రజలు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని. అన్నారు.. దేశమంతటా తెలంగాణ పాలన వైపు చూస్తుందని దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ కీలక శక్తిగా మరబోతుందని జోష్యం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని, తెలంగాణ హక్కును అడ్డుకుంటున్న తీరు పట్ల అసహన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ తాలూకా మాజీ ఇంచార్జి మందా శ్రీనాథ్, నాయకులు జింకలపల్లి రామిరెడ్డి, బొట్టు బిళ్ళ ఈరన్న, రాముడు తదితరులు పాల్గొన్నారు.

అయిజ : అయిజ మున్సిపాలిటీ లో కర్నూల్ రోడ్ పెట్రోల్ బంక్ చౌరస్తా దగ్గర నిర్వహించిన నిరసన ప్రదర్శన వంట వార్పు మరియు మహిళలు విన్నుతా పద్ధతిలో నిరసన చేశారు. కార్యాక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్.వి.యం.అబ్రహం వివిధ శాఖల చైర్మన్లు వైస్ చైర్మన్లు డైరెక్టర్లు వివిధ వార్డుల కౌన్సిలర్లు సర్పంచులు ఎంపిటిసిలు మరియు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అజయ్ అన్న సేవా దళం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు..

ధరూరు : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరు చూస్తే నేను కొట్టినట్టు చేస్తాను మీరు ఏడ్చినట్టు చేయండి అన్నట్టుగా వ్యవహరి స్తుందని కాంగ్రెస్ పార్టీ నాయ కులు జిల్లా అధికార ప్రతి నిధి ఎం సి.నందు అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యం పెట్రోలు డీజిల్ ధరలు పెంచుతూ ఉంది ఇప్పుడు గ్యాస్ సిలిండర్‌పై పెంచిన 50 రూపాయ ల ధర పైన ప్రజలు ఆగ్ర హంతో వ్యక్తం చేశారు.

ధన్వాడ : వంట గ్యాస్ ధర తగ్గించే దాకా పోరాడుతామని మండలం అధ్యక్షుడు మద్దిలేటి వెంకట్ రెడ్డి అన్నారు. బిజెపి ప్రభుత్వం పెంచు తున్న ధరలకు ప్రజలపై పడుతున్న భారం జిఎస్టి పేరు పై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలు కేంద్ర ప్రభుత్వం మాట్లాడుతున్న టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు మండల యువజన అధ్యక్షులు సునీల్ రెడ్డి ధన్వాడ సర్పంచ్ అమరేందర్ మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన టీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనే రాస్తారోకో విజయవంతం చేశారు. .

అమడబాకుల ఉపసర్పంచ్ సస్పెన్షన్ ఎత్తివేత ?

నవ తెలంగాణ - కొత్తకోట

కొత్తకోట మండలంలోని అమడబాకుల గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ చిన్నమ్మపై పడ్డ సస్పెన్షన్ హైకోర్టు ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందుకు సంబంధించిన నోటీసులు వారి తరుపు న్యాయవాదికి హైకోర్టు అందజేసింది. శుక్రవారం ఉపసర్పంచ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ చిన్నమ్మ మాట్లాడుతూ సర్పంచ్ బుచ్చన్న చేయని పనులకు అక్రమంగా బిల్లులు పెట్టుకొని గ్రామ కార్యదర్శి వెంకటేష్ గౌడ్ తో కుమ్మక్కై రూ.11 లక్షల 40.వెలకు చెందిన చెక్కుపై సంతకం చేయనందుకు నన్ను వేధింపులకు గురిచేశారని తెలిపారు. నాకు చదువు రానందున ఏ విషయం తెలుపకుండా చెక్కులపై సంతకాలు చేయాలని వేధించడంతో నాకు చదువు రాదు దేనికి ఎంత పని చేసాము ఆ పనికి బిల్లులు తీసుకుందామని చెప్పడంతో చెక్కులపై సంతకాలు చేయలేదని కక్ష కట్టారు. కొందరి రాజకీయ నాయకుల అండదండలతో కుమ్మక్కై కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో అప్పటి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష గ్రామంలో విచారణ చేపట్టకుండా నన్ను సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనను సస్పెండ్ చేయడంతో హైకోర్టును ఆశ్రయించానని వివరించారు. 27 ఫిబ్రవరి 2023న హైకోర్టు నుంచి అవినీతికి పాల్పడిన సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని తీర్పునిస్తూ యధావిధిగా ఉపసర్పంచ్ గా కొనసాగాలని తీర్పు వచ్చినట్లు పేర్కొన్నారు. అవినీతి సర్పంచ్‌పై పోరాడి యధావిధిగా ఉప సర్పంచ్ స్థానాన్ని దక్కించుకున్న చిన్నమ్మ కు మద్దతుగా గ్రామ యువకులు ఎం రామన్ గౌడ్, ఎం వెంకటరమణ, చెవ్వ నాగరాజు, వారాల శేఖర్ ,రమేష్, హరికృష్ణ , అరవింద్ గౌడ్ , నరేష్, గుల్లకు బాలరాజ్, బయల్ రాములు, శాంతి కుమార్, జంపన్న, చిన్న రాములు, కొల్లంపల్లి, తెలుగు బజార్, స్వామి, కు ష్ణరాములు, సాలె శ్రీను, మంజునాథ్ గౌడ్ తదితరులు పాల్గొని గ్రామపంచాయతీ దగ్గర బాణ సంచాలు పేర్చుతూ హర్షం వ్యక్తం చేశారు.

జాతీయ రహదారుల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి : కలెక్టర్:

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

పెండింగ్లో ఉన్న జాతీయ రహదారుల భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ కార్యదర్శి కేఎస్ శ్రీనివాసరాజు ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని జాతీయ రహదారుల పెండింగ్లో ఉన్న భూసేకరణ ప్రక్రియపై కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న జాతీయ రహదారుల భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూ సేకరణకు సంబంధించి మార్చి 31వ తేదీ వరకు అవార్డు పాస్ చేసి స్థలాన్ని జాతీయ రహదారులకు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియోకాన్ఫరెన్స్లో పేట కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పేట లో జాతీయ రహదారి 167 కు సంబంధించి పెద్ద చింతకుంట నుండి గుడెబల్లూర్ వరకు 9 గ్రామపంచాయతీలలో 231.16 హెక్టర్ల భూసేకరణ చేయాల్సి ఉందని ఇదివరకు 59.6 హెక్టార్లలో 3 జి పాస్ చేసి పాస్ చేయడం జరిగిందని అన్నారు మిగిలిన 171.81 హెక్టర్లకు మార్చి 15వ తేదీ వరకు ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. మొత్తం 231.16 హెక్టార్లు జాతీయ రహదారికి అప్పగించడం జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ , డిటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

నవతలంగాణ - ధరూర్

గద్వాల టౌన్ : మద్యం తాగి వాహనం నడిపి పట్టుబడితే.. మూడు నెలలపాటు లైసెన్స్ రద్దు చేస్తాం అని గద్వాల ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్‌లి మద్యం తాగి వాహనం నడుపుతు పట్టు బడిన వారిని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ.కే. సృజన ఆదేశాల మేరకు గద్వాల జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా పరిధిలోని వివిధ మండలాల్లో మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడిన 19 మందికి గద్వాల ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది శివకుమార్,గోపాల్, సుధాకర్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

గట్టు : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు పరిధిలోని మాచర్ల, ఇందువాసి బల్గేరా గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా శంకర్ శెట్టి శివయశెట్టి కు రూ.36000లు చెక్కును అశోక్ చిన్న ఈరన్నకు రూ.28000 లు చెక్కును.. ఇబ్రహీం ఎండీ సహన్ నిమిత్తం రూ.28000లు చెక్కులను.. మోహ తాస్లిం కౌసార్ బంహిధ్ భయ్ రూ.24000లు చెక్కును.. లక్ష్మీ విరోబా నిమిత్తం రూ.6500 లు చెక్కు అందజేశారు. ఆరోగ్య పరిస్థితి బాలేక ఆసుపత్రి లో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కుల అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ ,ఎంపీపీలు విజయ్ , ప్రతాప్ గౌడ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు , సర్పంచ్ సిద్ది రామప్ప, బీఆర్ఎస్ నాయకులు ఆలీ, సురేష్, పాల్గొన్నారు.

కాల్వ నిర్మాణం పనులు ప్రారంభం

ఊట్కూర్ : మండల పరిధిలోని తిప్రస్ పల్లి గ్రామంలోని కూర్వ గీరిలో ట్రెన్ ఎచ్ నిర్మాణం పనులను గ్రామ ఉపసర్పంచ్ అనిత టీఆర్ఎస్, గ్రామ అధ్యక్షుడు కావాలి సురేష్, వార్డ్ నెంబర్ సావిత్రమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులతో మురికి కాలువ నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందన్నారు గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో సర్పంచ్ సుమంగళ ఆధ్వర్యంలో గ్రామంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కురువ గుండప్ప , నరసింహులు , స్వామి ,పెద్ద రామప్ప , కోరి వెంకటేష్‌తో పాల్గొన్నారు.

యువకుడి పై కృష్ణ ఎస్ఐ దాడి

కృష్ణ : తాగిన మైకంలో ఎస్ ఐ యువకుడిపై దాడి చేసిన సంఘటన నారాయణ పేట జిల్లా కృష్ణ మండల కేంద్రములోని గురువారం రాత్రి 9 గంటలకు చోటుచేసుకుంది. యువకుడి విక్రమ్ స్థానిక తెలిపిన వివరాలు ప్రకారం యువకుడు కర్ణాటక రాష్ట్ర యాదగిరి జిల్లా కడేచుర ప్రవైట్ కంపెనీ పనిచేస్తూ వరుసగా రెండు మూడు రోజులు పాటు పనిచేస్తూ అలసటగా ఉండ డముతో తాగి ద్విచక్రవాహనంపై వస్తుండగా మార్కెట్ యార్డు దగ్గర అప్పటికే ఉన్న ఎస్ఐ పోలీసులు సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేస్తుండగా అదే సమయానికి పని ముగించుకుని ద్విచక్రంపై వచ్చిన యువకులు అపి డ్రంక్ అండ్ డ్రైవ్ గుర్తించే నోరు పెట్టి ఉదగా , సర్ నేను తాగిన ఇక మీదట తాగి వాహనము నడప కుండా ఉంటాను సర్ అని చెబుతుండగా ఎస్ఐ లంజకోడకా , దిగురా బండి బండిపై కూర్చుని మాట్లాడతావా లంజకొడుకా అని అనడముతో సర్ అనొద్దు లంజకోడకా అని ఆనందుకే ఏమిరా నువ్వుఏమైనా తోపువి అని తిడుతూ ఫైబర్ లాటితో దాడి చేశారు మరియు పోలీస్ వాహనంలో యువకుడిని నొక్కి వెంట్రుకలు పట్టుకుని వంగోబెట్టి వీపు, భుజాల పై దాడులు చేయడంముతో కొట్టిన స్థలంలో వాపులు వచ్చాయి యువకుడు అర్చితే శబ్దానికి సాటి ప్రయాణిస్తున్న ప్రయాణికులు వాదించిన వినకుండా దాడులు చేసినాడు అని యువకుడు ఆవేదన వ్యక్తంచేశారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం.

ఊట్కూర్ : మండలం పరిధిలోని అవుసలోనిపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా మాధురి, విద్యాశాఖాధికారి గా అనురాధ, మండల విద్యాధికారి గా నందిని,ప్రధానోపాధ్యాయులు గా పరుశురాం ఉపాధ్యాయులుగా త్రివేణి, రామ్ చరణ్,అఖిల్, జనార్ధన్ అజయ్,శివరాజ్,తరుణ్ ,నందిని, వైష్ణవి,శ్రీధర్,శివానంద,ఐశ్వర్య, శ్రీవేని,శరత్,సాయికిరణ్ వ్యవహరించారు . ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్ రెడ్డి,సహా ఉపాద్యాయుల ఖాసీం,అరుణ, భాస్కర్, వాలంటీర్లు వెంకటమ్మ, శ్రావ్యలు పాల్గొన్నారు.

నైతికత మానవతా విలువలపై పరీక్ష.

ఉండవల్లి : మనవపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే మొదటి సంవత్సరం విద్యార్థులకు శనివారం ఉదయం 10 గంటల నుంచి 1:00 వరకు నైతికత మానవతా విలువలపై పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతమ్మ ఒక ప్రకటన తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదివే విద్యార్థులందరూ ఇటి పరీక్షకు తప్పక హాజరు కావాలని వారు కోరారు. ఆరవ తేదీ నాడు సోమవారం నాడు పర్యావరణ విద్య అనే అంశంపై పరీక్ష ఉంటుందని వారు తెలిపారు ప్రభుత్వ నిబంధన ఆదేశాల మేరకు ఈ పరీక్షలకు హాజరు కచ్చితంగా రాయాల్సి ఉంటుందని వారు తెలిపారు కళాశాల నుంచి. మొత్తం 68 మంది విద్యార్థులు రాస్తున్నట్లు వారు తెలిపారు.

డోలారోహణంలో బీఆర్ఎస్ నాయకులు

నర్వ: నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ ఎస్సీ సెల్ మండల నాయకులు మ్యతరి గోపాల్ 2వ కుమారుని నామకరణ మహెూత్సవ వేడుకలలో బీఆర్ ఎస్ నర్వమండల నాయకులు పాల్గొన్నారు.శుక్రవారం రాయికోడ్ లో నామకరణ మహెూత్సవ వేడుకలతో పాటు మాజీ విఆర్వో పుల్లరి నర్సింహులు గృహప్రవేశం వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతనిధులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. మండల నాయకులు దండు అయ్యప్ప,%దీక్షూ% రాయికోడ్ గ్రామ అధ్యక్షుడు మందీపుల నారాయణాయ రెడ్డి,సీనియర్ నాయకులు డి శ్రీనివాసులు,గ్రామస్తులు సుధాకర్ రెడ్డి,యం శంకర్,కే శ్రీనివాసులు ,వెంకటయ్య గౌడ్,రాంపూర్ శంకర్,బోజ్జన్న,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ -మల్దకల్

మండలంలోని మల్లెం దొడ్డి గ్రామపంచాయతీలో కంటి వెలుగు శిబిరం ఎంపీపీ శ్రీ రాజ రెడ్డి , జెడ్పీటీసీ వై ప్రభాకర్ రెడ్డి పారంభించారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు , జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి (మండల సర్పంచులు అధ్యక్షులు) ఎంపీటీసీ సభ్యులు పరుశరాములు గారు టీఆర్ఎస్ మాణిక్ రెడ్డి , ఉప సర్పంచ్ వార్డు సభ్యులు , పంచాయతీ కార్యదర్శి కిష్టన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి

నవతెలంగాణ -ధరూర్

ఐకేపీవీఓఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఐకేపీవీఓఏల సంఘం జిల్లా అధ్యక్షులు డ్యామ్ అంజి కోరారు. వివిధసమస్యలు పరిష్కరించాలని మార్చి 16,17,18 తేదీలలో మూడు రోజులు కార్యక్రమం నిర్వహించి సమ్మె చేయాలని శుక్రవారం పీడీకి సమ్మె నోటీస్ అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గద్వాల్ మండల అధ్యక్షులు తిమ్మప్ప శ్రీనువాసులు, లక్ష్మయ్య తిమ్మప్ప,నారాయణ సత్యన్న పాల్గొన్నారు.

పారిశ్రామిక వాడలో అందని వైద్యం

ఈఎస్ఐ దవాఖానా జాడేదీ..

- 60 వేల మంది కార్మికులు.. 400 పైగా పరిశ్రమలు
- బొల్లారంలో స్థల సేకరణ.. భవన నిర్మాణం పట్ల అశ్రద్ధ
- డిస్పెన్సరీల్లో వైద్య పరీక్షల్లేవ్..మందుగోలి కరువు
- 100 పడకల ఆస్పత్రి నిర్మించాలని సీఐటీయూ పోరాటాలు



నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ మెడికల్ హబ్‌గా మారుతుంది. అత్యాధునిక ఆస్పత్రులు, వైద్య కళాశాలలు విస్తరిస్తున్నాయి.. అయితే, పారిశ్రామిక వాడల్లో కార్మికులకు ఉచిత వైద్యం అందని ద్రాక్షలా మారింది. ఇక్కడ వేలాది మంది కార్మికులు, కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు. జబ్బు చేస్తే మెరుగైన వైద్యం అందే పరిస్థితి లేదు. డిస్పెన్సరీల్లో మందుగోలి సైతం దొరకదని ఆవేదన చెందుతున్నారు. అత్యాధునిక సౌకర్యాలతో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

సంగారెడ్డి జిల్లాలో పటాన్‌చెరు, ఐడీఏ బొల్లారం, బొంతపల్లి, గడ్డపోతారం, ఖాజీపల్లి పారిశ్రామిక వాడలుగా విస్తరించాయి. ఈ ప్రాంతంలో సుమారు 400కి పైగా వివిధ రకాల పరిశ్రమలు ఉన్నాయి. వీటిల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. మహారాష్ట్ర, బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, బెంగాల్, కర్నాటక, తమిళనాడు, ఏపీతో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వలసొచ్చిన కార్మికులున్నారు. ఈ ప్రాంతంలో ఈఎస్ఐ ఆస్పత్రి లేకపోవడంతో కార్మికులకు అత్యవసర సమయాల్లో వైద్యం అందడం లేదు. పరిశ్రమల్లో నిత్యం పొల్యూషన్ మధ్య పనిచేయడం, కుటుంబాలు ఆ ప్రాంతంలోనే నివసించడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. కెమికల్, ఫార్మా, ఇతర పరిశ్రమల్లో ప్రమాదాలు తరచూ జరగడంతో కార్మికులు గాయాలపాలవుతున్నారు. సరైన సమయానికి వైద్యమందక జనవరి మాసంలో జరిగిన ప్రమాదాల్లోనే ఆరుగురు కార్మికులు చనిపోయారు. ఇటీవల కాలంలో గడ్డపోతారం, బొల్లారం, బొంతపల్లి, పటాన్‌చెరు, ఖాజీపల్లిలో వివిధ పరిశ్రమల్లో 58 అగ్ని ప్రమాదాలు జరిగాయి. వీటిల్లో 45 మంది కార్మికులు చనిపోయారు. 161 మంది గాయపడ్డారు. అత్యవసర వైద్యమందకపోవడం వల్ల కొందరు చనిపోయారు. స్థానికంగా ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు కోరుతున్నారు. వంద పడకల ఆస్పత్రి నిర్మించాలని సీఐటీయూ అనేక పోరాటాలు చేసింది.

100 పడకల ఆస్పత్రి అవసరం

పారిశ్రామిక వాడలో 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరి కుటుంబ సభ్యులతో కలిసి లక్షకు పైగా కార్మిక జనాభా ఉంది. కార్మికుల కోసం బొల్లారంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం చేయాలని స్థలం సేకరించారు. మూడేండ్లు కావస్తున్నా ఆస్పత్రి నిర్మించలేదు.

కనీసం పునాది కూడా తవ్వలేదు. స్థానికంగా మెరుగైన వైద్యం అందించేందుకు బొల్లారంలో వంద పడకల ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సిటీస్కానింగ్, ఎంఆర్ఐ, ఇతర వైద్య పరీక్షలు, ఆపరేషన్లు, అత్యవసర వైద్యం, 24 గంటలు డాక్టర్లు, సిబ్బంది, అంబులెన్స్, అవసరమైన మందుల సౌకర్యం అందుబాటులో ఉంచి మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు.

మొక్కుబడి డిస్పెన్సరీలు

కార్మికులకు వైద్యం అందించేందుకు ఈఎస్ఐ డిస్పెన్సరీలు పెట్టారు. బొంతపల్లిలో శిథిలావస్థలో ఉన్న అద్దె ఇంట్లో డిస్పెన్సరీ నడుస్తోంది. ఎప్పుడు కూలుద్దో అన్న టెన్షన్‌లో వైద్య సిబ్బంది ఉంటున్నారు. మరో డిస్పెన్సరీ రంగారెడ్డి జిల్లా బాచుపల్లిలో ఉంది. అక్కడికి సంగారెడ్డి జిల్లాలోని బొల్లారం, ఇతర కార్మికులు వెళ్లి వైద్యం చేయించుకోవాలంటే ఇబ్బందిగా ఉందంటున్నారు. బాచుపల్లిలో ఉన్న డిస్పెన్సరీని బొల్లారానికి మార్చాలని కార్మికులు, సీఐటీయూ ఎప్పటి నుంచో పోరాడుతున్నాయి. అత్యవసర పరిస్థితిలో సనత్‌నగర్‌లో ఉన్న ఆస్పత్రికి వెళ్లితే ఇన్‌పేషెంట్లకు మాత్రమే వైద్యం అందుతోంది.

వంద పడకల ఆస్పత్రి నిర్మించాలి



పారిశ్రామిక వాడల్లో ఉన్న కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాల కోసం బొల్లారంలో అత్యాధునిక సదుపాయాలతో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలి. ఆస్పత్రి కోసం గతంలోనే స్థలం సేకరించారు. నిర్మాణం గురించి పట్టించుకోవడంలేదు. ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకు అనేకసార్లు లేఖలు రాశాం. విన్నతిపత్రాలిచ్చాం. పారిశ్రామిక ప్రాంతంలో రోడ్లు అధ్వానంగా ఉండటం వల్ల అత్యవసర వైద్యం కోసం దూరం వెళ్లాల్సి వస్తే ఇబ్బందులు కల్గుతున్నాయి.

- కె.రాజయ్య- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు

ఈఎస్ఐ ఆస్పత్రి లేక అవస్థలు



ఈఎస్ఐ ఆస్పత్రి లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. అనారోగ్యం పాలైతే డిస్పెన్సరీకి వెళ్తే గోలీలిచ్చి పంపుతున్నారు. బాచుపల్లికి వెళ్లి రావాలంటే ఇబ్బందిగా ఉంది. బొల్లారంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించి వైద్యం అందుబాటులోకి తేవాలి.

- కార్మికుడు ఉమేష్- బొల్లారం

---

11 మంది మహిళా ఔత్సాహికవేత్తలకు మద్దతు

- 'లెవల్ అప్' ప్రోగ్రాం మద్దతు



హైదరాబాద్ : దేశంలోని ప్రముఖ కోవర్కింగ్ కమ్యూనిటీలలో ఒకటైన 91 స్ప్రింగ్ బోర్డ్, గూగుల్ ఫర్ స్టార్టప్స్ (జీఎఫ్ఎస్) భాగస్వామ్యంలో హైదరాబాద్ నుండి 11 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు మద్దతును ఇస్తున్నట్లు ఇరు సంస్థలు తెలిపాయి. తమ 'లెవల్ అప్' ప్రోగ్రామ్ మొదటి గ్రూప్ కోసం వీరిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నాయి. ఇది దేశవ్యాప్త వర్చువల్ యాక్సిలరేటర్ ప్రోగ్రామని 91 స్ప్రింగ్ బోర్డ్ తెలిపింది. ఇది మహిళా పారిశ్రామికవేత్తలు తమ స్టార్టప్‌లకు నిధులు సమకూర్చు దానికి, వారు తమ వ్యాపారాలను పెంచుకోవడానికి వీలు కల్పిస్తుం దని పేర్కొంది. ఈ మహిళా పారిశ్రామికవేత్తలు ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణం, సాఫ్ట్ వేర్, ఇంటర్నెట్, రవాణా, ఇతర పరిశ్రమల రంగాలలో టెక్ వ్యాపారాలను నడుపుతున్నారని 91 స్ప్రింగ్ బోర్డ్ సీఈఓ ఆనంద్ వేమూరి తెలిపారు.

ప్రయివేటు వినిమయంతో వృద్ధి

- యూనియన్ అసెట్ మేనేజ్‌మెంట్ అంచనా

హైదరాబాద్ : ప్రయివేటు వినిమయం, ప్రభుత్వ పెట్టుబడులు పెరగడం ద్వారా రాబోయే ఏళ్లలో భారత ఆర్థికాభివృద్ధి రేటు పెరగనుందని యూనియన్ ఎస్సెట్ మేనేజ్‌మెంట్ ఈక్విటీ కో-హెడ్స్ సంజయ్ బెంబాల్కర్, హార్థిక్ బోరాలు పేర్కొన్నారు. వచ్చే రెండు దశాబ్దాలు ఈ రెండే వృద్ధికి ప్రధాన ఇంధనంగా ఉండనున్నాయన్నారు. 55 శాతం పైగా జీడిపి ప్రయివేటు వినియోగం ద్వారానే వస్తుందన్నారు. కార్లను సొంతం చేసుకోవడం, విద్యుత్ వినియోగం, ఇంటర్నెట్ వాడకం ద్వారా ప్రయివేటు, ప్రభుత్వ పెట్టుబడులు పెరగనున్నాయన్నారు.

ఫైబ్ ఏడో వార్షికోత్సవం

నవతెలంగాణ-హైదరాబాద్

భారతదేశంలో వినియోగదారులకు రుణాన్ని అందించే అతి పెద్ద యాప్ ఫైబ్ 7వ వార్షికోత్సవంలోకి ప్రవేశించి. వినియోగదారులకు కంపెనీ రూ.10,000 కోట్ల విలువైన 4 మిలియన్ల రుణాలను వితరణ చేసింది. ఈసందర్భంగా ఫైబ్ సహ- వ్యవస్థాపకుడు, సీఈఓ అక్షయ్ మెహ్రోత్రా మాట్లాడుతూ... యువ వర్కింగ్ ప్రొఫెషనల్స్ కు నగదు రుణాలు ఇచ్చే అంశంలో తాము తమ కస్టమర్-ఫస్ట్ ఫిలాసఫీకి కట్టుబడి ఉన్నందుకు ఫైబ్ లో తాము గర్విస్తున్నామన్నారు. వినియోగదారుని డేటాకు మెరుగైన సాంకేతికత, భద్రతను అందించేందుకు తాము చేస్తున్న నిరంతర ప్రయత్నాలు ఈ కొత్త యాప్ లాంచ్ ద్వారా మరింత మెరుగు పరచబడతాయన్నారు. ఈ కొత్త యాప్ విడుదల చేసిన ఫైబ సహ-వ్యవస్థాపకుడు, సీఎఫ్ఎ ఆశిష్ గోయల్ మాట్లాడుతూ... తమ వినియోగదారులకు ఆర్థిక సేవలను సులభంగా అందుబాటులోకి తీసుకు రావడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.

రూ.199 మహిళలకు విటమిన్ డి పరిక్షలు

- అపోలో డయాగ్నోస్టిక్స్ తో జతకట్టిన హార్లిక్స్ ఉమెన్స్ ప్లస్

నవతెలంగాణ-హైదరాబాద్

ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో విటమిన్ డి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు హెచ్‌యుఎల్ వారి హార్లిక్స్ ఉమెన్స్ ప్లస్ దేశ వ్యాప్తంగా అపోలో డయాగ్నోస్టిక్స్ తో భాగస్వా మ్యాన్ని కుదర్చుకుంది. ఈసందర్భంగా హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ న్యూట్రిషన్ విభాగం ఉపాధ్యక్షుడు కృష్ణన్ సుందరం మాట్లాడుతూ... భారతదేశంలో విటమిన్ డి లోపం చాలా సాధారణమైన విషయం కాగా, ఈ సమస్య గురించి అందరిలో అవగాహన చాలా తక్కువగా ఉందన్నారు. రూ.199లకే మహిళలు విటమిన్ డి లోపాన్ని పరీక్షించుకునేందుకు, వారి ఎముకల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలనే దానిపై మరింత సమాచారాన్ని పొందేందుకు అనుమతిస్తుందన్నారు.

వేయి ఉద్యోగాల వరకు సృష్టించడమే యూపీఎస్ లక్ష్యం

నవతెలంగాణ-హైదరాబాద్

యూపీఎస్ భారతదేశంలో దాని సాంకేతిక కేంద్రాల నెట్వర్క్ ను విస్తరించడానికి 15-20 మిలియన్ల మధ్య వ్యూహాత్మక పెట్టుబడిని చేస్తోంది. ఈ కేంద్రాలు యూఎస్, యూరోప్ లో ఇన్-హౌస్ సాంకేతిక అభివృద్ధికి బాధ్యత ఉన్న యూపీఎస్ సాంకేతిక బృందాల ఉనికిని పూరిస్తాయి. యూపీఎస్ ఈ కేంద్రాల ద్వారా దేశీయ ఉద్యోగ సృష్టికి కట్టుబడి ఉంది. 2025 చివరికి కనీసం 1,000 ఉద్యోగుల వరకు తీసుకోడాన్ని లక్ష్యంగా చేసుకుంది. ఈసందర్భంగా యూపీ ఎస్ ఈవీపీ, చీఫ్ డిజిటల్, సాంకేతిక అధికారి బాల సుబ్రమణియన్ మాట్లాడుతూ.. యూపీఎస్ భారతదేశానికి కట్టుబడి ఉందన్నారు.

ఇండియా బుక్ఆఫ్ రికార్డ్స్‌కి నెక్సాన్ ఈవీ

నవతెలంగాణ-హైదరాబాద్

భారతదేశపు ప్రముఖ ఆటోమొబైల్ తయారీదారు, దేశంలో ఈవీ పరిణామానికి మార్గదర్శకుడైన టాటా మోటార్స్, అత్యంత విశ్వసనీయ, డ్రివెన్ ఈవీ - నెక్సాన్ ఈవీ ఒక ఈవీ వేగవంతమైన కాశ్మీర్ నుంచి కన్యాకుమారి డ్రైవ్ ను కవర్ చేయడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో విజయవంతంగా ప్రవే శించిందని గర్వంగా ప్రకటించింది. ఈసం దర్భంగా టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహి కల్స్ లిమిటెడ్, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ ఎండీ శైలేష్ చంద్ర మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా గొప్ప ఛార్జింగ్ మౌలిక సదుపాయాల లభ్యతకు ఈ విజయం నిదర్శనమన్నారు. దేశవ్యాప్తంగా టాటా పవర్ ఉనికిని మరింత బలోపేతం చేసిందని తెలిపారు. 75కేఎంఎస్ -100కేఎంఎస్ మధ్య క్రమ వ్యవధిలో ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్ ఉందని, ఇది భారతదేశ ఈవీ పర్యావరణ వ్యవస్థకు గొప్ప ఫీట్ అన్నారు.

దక్షిణాదిలో విస్తరించిన లుపిన్ డయాగ్నోస్టిక్స్

నవతెలంగాణ-హైదరాబాద్

అంతర్జాతీయంగా ఫార్మా రంగంలో అగ్రగామి సంస్థ లుపిన్ లిమిటెడ్ (లుపిన్) దక్షిణాది విస్తరణలో భాగంగా తమ నూతన ప్రాంతీయ రెఫరెన్స్ లేబరేటరీని హైదరాబాద్ లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఈ రీజనల్ రెఫరెన్స్ లేబరేటరీ, లుపిన్ డయాగ్నోస్టిక్స్ ప్రస్తుత నెట్వర్క్ దేశవ్యాప్తంగా 380కు పైగా లుపి మిత్రా (లుపిన్ ఫ్రాంఛైజీ కలెక్షన్ కేంద్రాలు), 23 లేబరేటరీలకు జోడించడం జరుగుతుంది. నివారణ ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంతో పాటుగా అందుబాటు ధరలలో ఉంచడానికి లుపిన్ డయాగ్నోస్టిక్స్ కట్టుబడింది. ఈ లేబరేటరీ ప్రారంభంతో, లుపిన్ డయాగ్నోస్టిక్స్ అత్యధిక నాణ్యత కలిగిన, ఆధారపడతగిన డయాగ్నోస్టిక్ సేవలను హైదరాబాద్ పాటుగా చుట్టుపక్కల నగరాల వినియోగదారులకు అందించనుంది. "దేశవ్యాప్తంగా వ్యక్తులతో పాటుగా కుటుంబాలకు సైతం అందుబాటు. ధరలలో ఆరోగ్య సంరక్షణ సేవలను అందించాలనే మా లక్ష్యాన్ని కొనసాగిస్తుండటం పట్ల సంతోషంగా ఉన్నాము". అని లుపిన్ డయాగ్నోస్టిక్స్ సీఈఓ రవీంద్రకుమార్ అన్నారు.

అమేజాన్ సూపర్ వేల్యూ డేస్‌తో హెూలీ సంబరాలు

నవతెలంగాణ-హైదరాబాద్

తమ పరిపూర్ణమైన హెూలీ పార్టీని నెరవేర్చడానికి అమేజాన్ ఫ్రెష్ పై సూపర్ వేల్యూ డేస్ సమయంలో కస్టమర్స్ తమ షాపింగ్ అవసరాలకు 45% వరకు డిస్కౌంట్ పొందవచ్చు. నిత్యావసరాలు, ఇంకా ఎన్నో వాటి పై ఆఫర్స్ తో కస్టమర్స్ 1 నుండి 7 మార్చి వరకు షాపింగ్ అందుబాటులో ఉంటుంది. తమ మొదటి అమేజాన్ ఫ్రెష్ ఆర్డర్ పై ప్రైమ్ కస్టమర్స్ రూ 250 వరకు, రెగ్యులర్ అమేజాన్ కస్టమర్స్ రూ. 200 వరకు క్యాష్ బ్యాక్ ను పొందవచ్చు. ఐసీఐసీఐ క్రెడిట్ - డెబిట్ కార్డ్ కనీస కొనుగోలుకు రూ 2,500 , డిస్కౌంట్స్ రూ 300 వరకు 4 నుండి 7 మార్చి 2023 వరకు తక్షణ డిస్కౌంట్ పొందవచ్చు.

ఇంటర్ విద్యార్థుల కోసం టెలీ మానస్

- పరీక్షల పట్ల ఒత్తిడి ఉంటే ఫోన్ చేయండి
- టోల్‌ఫ్రీ నెంబర్ 14416
- 24 గంటలూ అందుబాటులో : నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయాన్ని, ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులను నియమించింది. 24 గంటలూ విద్యార్థులకు టెలీ మెంటల్ హెల్త్ అసిస్టెన్స్ అండ్ నెట్‌వర్కింగ్ అక్రాస్ ద స్టేట్స్ (టెలీ మానస్)ను ఇంటర్ బోర్డు అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలి కాలంలో ఇంటర్ విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే.

ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలతోపాటు ఫలితాలు వెల్లడించేంత వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులెవరైనా పరీక్షల పట్ల భయం, ఒత్తిడి లేదంటే ఇంటర్ విద్యకు సంబంధించిన ఇతర ఏదైనా సమస్యలుంటే సైకాలజిస్టులు, సైకియాట్రిస్టుల దృష్టికి తీసుకొస్తే కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. ఇది ఉచితంగా అందించే సేవలని స్పష్టం చేశారు. టెలీ మానస్ టోల్‌ఫ్రీనెంబర్ 14416కు ఫోన్ చేయాలని కోరారు. టెలీ మానస్ సేవలు కౌన్సిలింగ్, సైకో సోషల్ సపోర్టు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఉచితంగా సైకియాట్రిక్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

ఇంటర్ పరీక్షలను విజయవంతంగా నిర్వహిద్దాం : మంత్రి సబిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఈనెల 15 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపట్టిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మంత్రిని హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం (టీఎస్‌జీసీసీఎల్ఏ-475) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి రమణారెడ్డి, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ కలిశారు. గతనెలలో ప్రారంభమై ఈనెల రెండో తేదీ వరకు ఇంటర్ బోర్డు నిర్వహించిన జనరల్, ఒకేషనల్ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు. ఈ నేపథ్యంలో తమ సంఘం నుంచి మంత్రిని కలిసి ధన్యవాదాలు ప్రకటించారు. ఈనెల 15 నుంచి జరిగే ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం తరపున అధ్యాపకులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణకు సంబంధించిన అన్ని విషయాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రకటించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమావేశాలు

- ప్రజాసంఘాల నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10,11 తేదీల్లో మండల కేంద్రాల్లో, 14,15 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు, సభలు, సమావేశాలు నిర్వహించాలని ప్రజాసంఘాలు నిర్ణయించాయి. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, ఏఐఏడబ్ల్యూయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొప్పని పద్మ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేశ్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణజ్యోతి, ఉపాధ్యక్షులు ఆశాలత మాట్లాడారు. ఆ సభలు, సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు.

పగటి కలగానే మిగులుతుంది..

బీజేపీకి కేరళలో చోటు లేదు : సీపీఐ(ఎం), కాంగ్రెస్

- ఇక్కడి ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులు : ఐయుఎంఎల్

న్యూఢిల్లీ : మూడు ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రధాని మోడీ చేసిన ప్రసంగం రాజకీయంగా తీవ్ర కలకలం రేపింది. న్యూఢిల్లీలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో మాట్లాడుతూ, కేరళలో బీజేపీ కూటమి అధికారంలోకి రావటం తన కలగా ప్రధాని చెప్పుకొచ్చారు. అయితే కేరళకు సంబంధించి ఆయన కల..కలగానే మిగిలిపోతుందని సీపీఐ(ఎం), కాంగ్రెస్, ఐయుఎంఎల్ పార్టీలు స్పందించాయి. ఎన్డీయే అధికార రాష్ట్రాల జాబితాలో కేరళ చేరదని, క్షేత్రస్థాయిలో అలాంటి అవకాశమే లేదని శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఆ పార్టీల నాయకులు వ్యాఖ్యానించారు. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఎం.ఎ.బేబి మాట్లాడు తూ, "ప్రధాని మోడీదంతా పగటి కల. కాషాయ పార్టీకి ఒక్క విషయం ఇక్కడ గుర్తుచేయాలి. కేరళలో ఆ పార్టీకి ఉన్న ఒకే ఒక్క స్థానం 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పోయింది. ఆ స్థానాన్ని లెఫ్ట్ ఫ్రంట్ కైవసం చేసుకుంది. కేరళలో బీజేపీ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. దీనినిబట్టే ప్రధాని మోడీ కల.. నెరవేరే అవకాశమే కేరళలో లేదు" అని వివరించారు. కేరళ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.డి.సతీశన్ మాట్లాడుతూ, "కేరళలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదు. ఎందుకంటే ఫాసిస్టు, ఫ్యూడల్ భావజాలానికి ఇక్కడి ప్రజలు మొదట్నుంచీ వ్యతిరేకం. బీజేపీ రాజకయాలకు ఇక్కడ స్థానమే లేదు. మతతత్వ శక్తులకు కేరళ ప్రజలు చోటివ్వరు. బీజేపీని అడ్డుకునేందుకు కాంగ్రెస్, యుడీఎఫ్ ఎప్పుడూ ముందుంటుంది" అని అన్నారు. కాంగ్రెస్ మిత్ర పక్షం 'ఐయుఎంఎల్' కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. "క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిపై ప్రధాని మోడీకి అవగాహన లేదు. మతతత్వ శక్తులు ఎన్నోమార్లు ఇక్కడ రాజకీయంగా గెలవడానికి ప్రయత్నించాయి. కానీ ఎన్నడూ అది సాధ్యపడలేదు. ఎందుకంటే ఇక్కడి ప్రజలు రాజకీయంగా చైతన్య వంతులు" అని ఐయుఎంఎల్ నాయకుడు ఎం.కె. మునీర్ అన్నారు. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోడీ చేసిన ప్రసంగం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మైనార్టీల మద్దతుతో మూడు రాష్ట్రాల్లో బీజేపీ తన స్థానాన్ని ఎలాగైతే బలపర్చుకుందో, అలాగే కేరళలోనూ జరుగుతుందన్నారు.

అగ్రి ఎక్స్‌పో రైతులకు ఎంతో మేలు

- ప్రారంభోత్సవంలో మంత్రి నిరంజన్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అగ్రి ఎక్స్‌పో నిర్వహించడం ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో మూడు రోజులపాటు జరగనున్న అగ్రి ఎక్స్‌పో మంత్రి ప్రారంభించారు. దేశ నలుమూలలకు చెందిన 150కి పైగా ఎగ్జిబిటర్లు, 30 వేల మంది సందర్శకులు హాజరవుతారని తెలిపారు. అగ్రి స్టార్టప్స్ కోసం ప్రత్యేక విభాగమైన స్పార్క్‌టీ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసీఏఆర్), రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీల క్లస్టర్ జ్ఞాన కేంద్రం, గణనీయ సంఖ్యలో పాల్గొన్న పలు ప్రధాన పరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఇంత భారీస్థాయిలో అగ్రి ఎక్స్‌పో జరగడం ఇదే మొదటిసారి అన్నారు. వ్యవసాయంలో వివిధ రకాల యంత్రాలు, వినూత్న ఆవిష్కరణలను ఇక్కడ ప్రదర్శిస్తున్నారని చెప్పారు. ఈ ప్రదర్శన వినూత్న ఆవిష్కర్తలకు మాత్రమే కాకుండా రైతులకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. కిసాన్ ఫోరమ్ కన్వీనర్ నిరంజన్ దేశ్‌పాండే, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలకు సంబంధించిన పలు వురు అతిథులు హాజరయ్యారు.

ఇంటర్ విద్యార్థుల కోసం 'టెలీ మానస్'

- పరీక్షల పట్ల ఒత్తిడి ఉంటే ఫోన్ చేయండి
- టోల్‌ఫ్రీ నెంబర్ 14416
- 24 గంటలూ అందుబాటులో : నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయాన్ని, ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులను నియమించింది. 24 గంటలూ విద్యార్థులకు టెలీ మెంటల్ హెల్త్ అసిస్టెన్స్ అండ్ నెట్‌వర్కింగ్ అక్రాస్ ద స్టేట్స్ (టెలీ మానస్)ను ఇంటర్ బోర్డు అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలి కాలంలో ఇంటర్ విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలతోపాటు ఫలితాలు వెల్లడించేంత వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులెవరైనా పరీక్షల పట్ల భయం, ఒత్తిడి లేదంటే ఇంటర్ విద్యకు సంబంధించిన ఇతర ఏదైనా సమస్యలుంటే సైకాలజిస్టులు, సైకియాట్రిస్టుల దృష్టికి తీసుకొస్తే కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. ఇది ఉచితంగా అందించే సేవలని స్పష్టం చేశారు. టెలీ మానస్ టోల్‌ఫ్రీనెంబర్ 14416కు ఫోన్ చేయాలని కోరారు. టెలీ మానస్ సేవలు కౌన్సిలింగ్, సైకో సోషల్ సపోర్టు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఉచితంగా సైకియాట్రిక్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

అద్దంలా ఆర్ అండ్ బీ రోడ్లు : మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ - హైదరాబాద్

రాష్ట్రంలో ఆర్ అండ్ బీ రోడ్లు అద్దంలా తయారవుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఎర్రమంజిల్ లోని ఆర్.అండ్.బీ ప్రధాన కార్యాలయంలో ఆర్ అండ్ బీ సెక్రటరీ శ్రీనివాస్ రాజు, స్పెషల్ సెక్రెటరీ విజయేంద్ర బోయి, ఈఎన్‌సీ రవీందర్ రావు, ఇతర అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 1170 పీరియాడికల్ రెన్యువల్ రోడ్ల మరమ్మతుల పనుల కోసం రూ . 2875 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారని చెప్పారు. అందులో సుమారు రూ.570 కోట్లతో 232 పనులు ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 ఏజెన్సీలు పనులు చేపట్టాయని, ప్రతీ ఏజెన్సీ వారానికి కనీసం ఒక పని పూర్తి చేయాలని ఆదేశించారు. కావున పురోగతిలో ఉన్న మిగతా 938 పనులను వారానికి 60 చొప్పున నెలలో 240 పనులు పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకొని పని చేయాలని మంత్రి అధికారులను అదేశించారు. ప్రణాళిక ప్రకారం మూడున్నర నుంచి నాలుగు నెలల్లోపు అంటే జూన్ నాటికి అన్ని పనులు పూర్తి కావాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతీవారం తానే స్వయంగా రోడ్ల వర్క్ ప్రోగ్రెస్ పరిశీలిస్తానని మంత్రి అధికారులతో అన్నారు.

హైదరాబాద్‌లో యూనిస్కాలర్స్ కార్యాలయం

- ప్రారంభించిన టీఎస్ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఎండ్ టూ ఎండ్ సేవలను అందించడానికి వీలుగా హైదరాబాద్‌లో యూనిస్కాలర్స్ కార్యాలయాన్ని ఓపెన్ చేసింది. శుక్రవారం రాజ్‌భవన్ రోడ్డులో ఈ కార్యాలయాన్ని ఐఆర్ఎస్‌ఈ డైరెక్టర్ డాక్టర్ సతీశ్‌కుమార్‌తో కలిసి టీఎస్ఆర్టీసీ చైర్మెన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాల్లో విద్యనభ్యసించే వారికి మెరుగైన సేవలను అందించాలని ఆకాంక్షించారు. యూనిస్కాలర్స్ వ్యవస్థాపకులు అమిత్‌సింగ్ మాట్లాడుతూ...ముంబై, ఢిల్లీ, బెంగుళూరు, చెన్నైలలో తర్వాత హైదరాబాద్‌లో కార్యాలయం ప్రారంభించడం సంతోషకరంగా ఉందని చెప్పారు. విదేశీ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనే విద్యార్థుల సంఖ్య హైదరాబాద్‌లో 135 శాతం పెరిగిందని తెలిపారు. రాబోయే కాలంలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నామన్నారు. స్టడీలోన్స్, ఆయా విశ్వవిద్యాలయాల్లో కోర్సుల బోధనను పోల్చడం, కెరీర్, కోర్సు మ్యాపింగ్, ఎస్ఓపీ, ప్రాపర్టీ గైడ్‌లైన్స్, తదితర అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చేందుకు తమ సంస్థలో వంద మందికిపైగా కౌన్సిలర్లు ఉన్నారని వివరించారు.

2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి : టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

2003 డిసెంబర్ 22కు ముందు నోటిఫికేన్ ఇచ్చి 2004 జనవరి ఒకటి తర్వాత నియామకాలు జరిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాతపెన్షన్ వర్తింపజేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను రాష్ట్రంలోనూ అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఉమ్మడి రాష్ట్రంలో 2003 డియస్సీ నోటిఫికేషన్ 2003 నవంబర్‌లో ఇచ్చారని తెలిపారు. 2004 జులై నాటికి ఫలితాలు వెలువడ్డాయనీ, నియామక ఉత్తర్వులు మాత్రం 2005లో ఇచ్చారని చెప్పారు. అలాంటి ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్రంలో ఆరు వేల మంది, ఇతర శాఖల్లో మరో ఆరు వేల మంది ఉంటారు. వీరందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.